ధన్ రూప్ స్టోర్స్
ఇప్పుడు పరిచిగా ఎలుగుబట్టి, సంతోషం ధరం కంటే, పిక్నిక్ బాగా ప్రేరణ, [illegible] మరియు మూడు రంగుల [illegible]
రామమోహన్ లైబ్రరీ పక్కన ([illegible] వీధి)
బందరు రోడ్, విజయవాడ-2
25% అంతకు మించి [illegible] తేయండి.

304148

మద్రాసు
బుధవారం
14-11-'73

THE ANDHRA PATRIKA
Regd. No. 1118

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

సంపుటం: 60
సంచిక: 217
పుటలు 4 వెల: 16 పైసలు
విజయవాడలో 21 పైసలు

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

అందమైన ఉంగరాలు
స్వచ్ఛమైన వజ్రాలు
బా. పాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రతన్ బజారు, మద్రాస్-3.

ఒప్పందం అమలులో చిక్కులు: వాల్డ్ హీమ్‌కు ఈజిప్టు ఫిర్యాదు?

కైరో, నవంబరు 13: యుద్ధ విరమణ ఒప్పందం అమలుపై ఈజిప్షియన్, ఇస్రాయేలీ అధికార్లమధ్య ఎచ్చిన విభేదాలవల్ల తీవ్ర పరిస్థితి ఏర్పడిందని, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి జనరల్ కర్ట్ వాల్డ్‌హీమ్‌కు ఈ విషయం నివేదించవలసి వుంటుందని అధికారవర్గాలు 'అల్-అహ్రామ్' ప్రకటించింది.

కైరో—సూయజ్ రోడ్డుపైకల రిపస్థావరాలను ఇస్రాయిల్ యింకా సమితి దళానికి అప్పగించలేదని సమితి ప్రతినిధి చెప్పినట్లు కూడా ఈ పత్రిక ప్రకటించింది.

ఈజిప్టు 110 మంది ఇస్రాయిలీ యుద్ధ ఖైదీల పేర్ల జాబితాను అందజేసినట్లు చెప్పబడుతున్నది.

ఈజిప్షియన్, ఇస్రాయిలీ అధికారులు నిన్న కైరో—సూయజ్ రోడ్డు 101 వ కిలోమీటర్‌వద్ద శిబిరంలో మూడు గంటల పాటు సమావేశమై, ఒప్పందం అమలు గురించి చర్చించారు. మళ్ళీరేపు సమావేశం కావలసివుంది. అంతే తనికీ కేంద్రాల సమస్య వచ్చి పడినందువల్ల ఈ సమావేశం జరుగుతుందో లేదో చెప్పజాలమని కైరోలోని సమితి ప్రతినిధి క్రిస్టియన్ హార్ (యుగోస్లావియా) అన్నారు.

101 వ కిలోమీటర్ వద్ద...

కాదు ఇలా వుండగా కైరో—సూయజ్ రోడ్డుపై 101 వ కిలోమీటర్‌వద్ద ఐక్యరాజ్యసమితి దళాలు ఒక తనికీ స్థావరాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కైరోనుంచి వార్త వెలువడింది. దీనికి తూర్పుగా కొద్ది మీటర్ల దూరంలో ఇస్రాయిలీ సైనికులు యింకా వున్నారు.

ఇలాగా సమిత దళాధిపతిగా మేజర్ జనరల్ ఎన్ డెగ్ సిలస్సో నియామకాన్ని భద్రతామండలి ఆమోదించినట్లు ఐక్యరాజ్యసమితి నుంచి రాయిటర్ ఒకవార్త పంపింది.

ఇదే సమితి పర్యవేక్షక దళం పెట్టిన అనేక రోధాన్ని ఇస్రాయిలీ దళాలు నిన్న తొలగించినట్లు షెల్ఆనిక్‌లో సైనికాధికారులు ప్రకటించారు. బలప్రయోగంతో ఈ పని జరిగిందో లేదో వారా ప్రకటనలో తెలుపలేదు. అటువంటి నష్టతి ఏదీ అవలంబించబడలేదని సైనిక వ్యాఖ్యాతలు మాటలుకు అంటున్నారు.

ఆ అవరోధంవల్ల సూయజ్ పట్టణానికి వచ్చి మంగా వుంటున్న ఇస్రాయిలీదళాలకు మిగిలిన (ఇస్రాయిలీ) బలాలతో విటుంటే సంబంధం లేకుండా పోయింది. ఇస్రాయిలీలు సమితి దళాన్నే ఆ అవరోధం తొలగించవలసిందని మొదట కోరారట. అందుకు వారంగీకరించక పోయేటప్పటికి ఇస్రాయిలీలే తీసివేసినట్లు పై ప్రకటనలో చెప్పడంచబడింది.

చర్చించవలసిన విషయాలు ఇంకా వున్నాయి: కిస్సింజర్

ఈ వ్యవహారం ఇలా వుండగా అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ కిస్సింజర్ నేడు పెకింగ్‌లో ఒక గోష్ఠి జరుపుతూ అది వారంవాడు సంతకాలు జరిగిన ఒప్పందం అమలుపై ఈజిప్టు, ఇస్రాయిలీలు చర్చించవలసిన విషయాలు యింకా వున్నాయన్నారు. ఇది త్వరలోనే పూర్తి అవుతుందని ఆశిస్తున్నామని అదికారానే, కొద్ది వారాలలోనే శాంతి మహాసభ ఏర్పాటుకు తాను ఉన్నక్రమించగలమని అన్నారు.

హీత్ - గోల్డామీర్ సమావేశం

ప్రపంచ సోషలిస్టు నాయకుల మహాసభలో పాల్గొనేందుకై వచ్చిన ఇస్రాయిలీ ప్రధాని శ్రీమతి గోల్డామీర్ సోమవారంనాడు బ్రిటిష్ ప్రధాని శ్రీ ఎడ్వర్డ్ హీత్‌తో సంభాషించారు. పశ్చిమ ఆసియాపట్ల ఆయన వైఖరిని మార్చడానికేమి, బలపాటి నాయకుల వైఖరిని మార్చడానికేమి ఆమెచేసిన ప్రయత్నం ఫలించలేదని లండన్‌లో అనుకొంటున్నారు.

విలేకరులతో ఆమె ముచ్చటిస్తూ, సిరియా ఆదీనంలో వున్నవారితో సహా ఇస్రాయిలీ యుద్ధ ఖైదీలను విడుదల చెయ్యాలని కోరారు.

సోవియెట్‌రష్యా అరబ్‌రాజ్యాలకు విశేషంగా సహాయం చేస్తున్నప్పటికీ ఆ రాజ్యంతో తిరిగి దౌత్య సంబంధాలు నెలకొల్పడానికి ఇస్రాయిల్ సిద్ధంగా వుందన్నారు.

పొడ్గార్నీ హామీ

పశ్చిమ ఆసియాలో సుస్థిర శాంతి నెలకొల్పడానికి సమస్త రాజ్యాలు భద్రతకు సోవియెట్ రష్యా కృషి చెయ్యగలదని ఆశకుడు పొడ్గార్నీ మాస్కోలో ప్రకటించారు.

ఇదే సమితి పర్యవేక్షక దళం పెట్టిన అనేక యుద్ధ ఖైదీలను విడుదలకు గురిచేశారనే ఇస్రాయిల్ ఆరోపణను అంతర్జాతీయ రెడ్ క్రాస్ మహాసభ లోపిపుచ్చినట్లు జెనీవా నుంచి వార్త అందింది.



అన్ని దేశాలలోనూ ఆహార రేషనింగ్ అవసరమయే స్థితి

రోమ్, నవంబరు 13: కొరతల కారణంగా ధనిక, నిర్ధనికదేశాలు అన్నిటిలోను ఆహార రేషనింగ్ ప్రవేశపెట్టవలసి వస్తుందని 130 దేశాల ప్రభుత్వ ప్రతినిధులను ఉద్దేశించి హెచ్చరించడం జరిగింది.

ప్రపంచఆహారసంస్థ ద్వైవార్షిక సాలకవర్గ మహాసభ ప్రారంభ సమావేశంలో ఉపన్యసిస్తూ జపాన్ ప్రముఖ ఆర్థిక నిపుణుడు డాక్టర్ సబురోఓకినా ఈ హెచ్చరిక చేశారు.

ప్రపంచ ఆహారసంస్థ డైరెక్టరు జనరలు శ్రీ బోయర్మా కూడా 40మందిమంత్రులతో కూడిన ఆ ప్రతినిధులను భవిష్యత్‌లో క్షామ ప్రమాదాల నివారణకు ఆహారం నిల్వచేయాలని కోరారు. నిరంతరం అస్వస్థంగా వుంటున్న ప్రపంచ వ్యవసాయపద్ధతుల్లో దీర్ఘకాలమార్పులు జరగటం అవసరం అని కూడా ఆయన చెప్పారు. అప్పుడుగాని ఆహార స్థిరత్వము సాధించి వర్షమాపదేశాలకు తోడ్పడటం సాధ్యకాదని ఆయన చెప్పారు.

ఆహార కొరతవల్ల దీర్ఘకాలపరిణామాలపై గట్టి హెచ్చరిక డాక్టర్ ఒకినాండి వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా వున్న ఆహార కొరత కారణంగా ఆహారోత్పత్తిని అధికంచేసి, జనసంఖ్యను తగ్గించడం అవసరం అని ఆయన అన్నారు.

బాంగ్లాకు ఆహారసంస్థ సభ్యత్వం

రోమ్, నవంబర్ 13: పాకిస్తాన్ అభ్యంతరం చెప్పినప్పటికీ ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార వ్యవసాయ సంస్థలో బాంగ్లాదేశ్ చేర్చుకోబడింది.

బాంగ్లాచేర్పుపై రహస్య వోటింగ్ జరుగగా 104 మంది అనుకూలంగా, ఆరుగురు వ్యతిరేకంగా వోటు చేశారు. ఎనిమిది మంది వోటింగ్‌లో పాలొన్న లేదు.

ఈయేటివరదల్లో రు.485కోట్ల ఆస్తి నష్టం: 1257 జననష్టం

న్యూఢిల్లీ, నవంబరు 13: దేశంలోని వివిధ ప్రాంతాలలో ఈ యేడు వరదలవల్ల పంటలకు, ఇళ్లకు, వాణిజ్యసంబంధిత కార్యక్రమాలకు కలిగిన [illegible] 485 కోట్లకు మించింది. ఇందులో [illegible] పంటలకు కలిగిన నష్టమే రు. 364 కోట్లు గా వుంది.

మొత్తంమీద 1257 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రాణనష్టం గుజరాత్, జమ్ము—కాశ్మీర్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో ఎక్కువగా ఉంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో 2.1 లక్ష పశువులు నష్టపోయాయి.

77 లక్షల హెక్టార్ల పంట భూములలో సహా 158 లక్షల హెక్టార్ల ప్రాంతంలో 318 లక్షల జనాభా దెబ్బ తిన్నట్లు నిన్న రాజ్యసభకు సమర్పించిన 23 పుటల నివేదికలో నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ కె. సి. పంత్ పేర్కొన్నారు.

1953—73 మధ్యకాలంలో వర్షాల వల్ల వచ్చిన నష్టాలలో ఈ యేడు కలిగిన నష్టం రెండవ అత్యధిక స్థానం ఆక్రమించింది. 1971 లో జరిగిన నష్టం రు. 631 కోట్లు మించింది. 1953—72 మధ్య నగటు నష్టం రు. 126 కోట్లుగా వుంది.

వరదబాధిత ప్రాంతాలకు కేంద్రం సహాయం

వరద బాధిత ప్రాంతాలకు సహాయం క్రింద ఇంతవరకు కేంద్రం ఏడు రాష్ట్రాలకు రు. 1025 లక్షలు ఇచ్చినట్లు మంత్రి సభవారికి తెలియచేశారు.

వరద నష్టాలను అంచనా వేసేందుకు అస్సాం, గుజరాత్, జమ్ము—కాశ్మీర్, కేరళ, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, త్రిపుర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లలో కేంద్ర బృందాలు పర్యటించాయి.

జమ్ము—కాశ్మీర్‌కు రు. 294 లక్షలు, కేరళకు రు. 134.50 లక్షలు, త్రిపురకు రు. 106 లక్షలు సహాయం చేయాలని సిఫార్సు చేయడం జరిగింది. ఇందుకు మించి పుల్లె జమ్ము—కాశ్మీర్‌కు రు. 50 లక్షలు, కేరళకు రు. 25 లక్షలు, త్రిపురకు రు. 100 లక్షలు సహాయంగా ఇంతవరకు అందించడం జరిగింది. ఇతర రాష్ట్రాలకు చేయాల్సిన సహాయం అంచనాలు ఇంకా తయారు కాలేదు. అయినా రాజస్థాన్‌కు రు. 500 లక్షలు, పశ్చిమ బెంగాలుకు రు. 200 లక్షలు, ఒరిస్సాకు రు. 100 లక్షలు, గుజరాతుకు రు. 50 లక్షలు తాత్కాలికంగా సహాయం అందించడం జరిగిందని మంత్రి వివరించారు.

ప్రభుత్వం సేకరించిన ధాన్యం వివరాలు

ఇంతవరకు ఈ యేడు 5.2 లక్షల టన్నుల బియ్యం తదితర ముతక ధాన్యాలు సేకరించడమైందని ఆహారశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నిన్న రాజ్యసభకు తెలియచేశారు. గత ఏడాది ఇదేకాలంలో సేకరించిన ధాన్యాలు 1.6 లక్ష టన్నులు మాత్రమే.

గత ఏడాదితో పోల్చినప్పుడు ఈ యేడు మార్కెట్‌కు 40 శాతం అధికంగా ధాన్యాలు రావడం జరిగినట్లు సభలో తాము చేసిన ప్రకటనపై ఎన్. జి. గోరేకు వివరిస్తూ రష్యానుంచి ఋణంగా అందిన 20 లక్షల టన్నుల గోధుమలో 50 శాతం ఇప్పటికే పండిన పంటేనని, మిగిలింది ఆస్ట్రేలియా, కెనడాలనుంచి దిగుమతి అవుతున్నదని, అందులో ఒక్క గింజ కూడా అమెరికానుంచి వచ్చిందికాదని జనసంఘం సభ్యుడు శ్రీ జె. పి. మథుర్‌కు మంత్రి వివరించారు.

సేకరణ ధరలు పెంచిన కారణంగా సరఫరా ధరలు పెంచడాన్ని మంత్రి సమర్థించారు.

వాతావరణ పరిస్థితులు అనుకూలించినందున ఆహార ధాన్యాలు, ప్రత్యేకించి బియ్యం జనుము, ప్రతి ఉత్పత్తులు "గత ఏటికంటె చాలా ఎక్కువగా ఉండగలవని" అశిస్తున్నట్లు ఆయన తెలియచేశారు.

ధరలపరిస్థితి కొంత కష్టాన్ని కలిగిస్తున్నప్పటికీ, జొన్నలు, మొక్క జొన్నలువంటి ముతక ధాన్యాల ధరలు అప్పుడే తగ్గడం ఆరంభించాయని ఆయన అన్నారు.

పంటలు బాగా పండే అవకాశాలు ఏర్పడటంతో ఆహార పరిస్థితి మెరుగు కాగలదని, రాష్ట్రాల సహకారంతో ఎక్కువగా ధాన్యాలు సేకరించడం సాధ్యమేనని ఆయన అన్నారు.

మావోతో కిస్సింజర్ మంతనాలు

పెకింగ్, నవంబర్ 13: అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ కిస్సింజర్ చైనా అధ్యక్షుడు మావో సేటుంగ్‌ను మువ్వురు కలుసుకొన్నారు. మావోను ఇప్పిస్తూ కలుసుకొన్న మొదటి విదేశ రాజకీయవేత్త ఈయనేనని అంటున్నారు. గతరాత్రి సిరుభయులు దాదాపు రెండు గంటల సేపు సంభాషణలు జరిపారు.

వాటర్ గేట్ వ్యవహారం అలా వున్నప్పటికీ శ్రీ నిక్సన్‌లో తనకు పూర్తి నమ్మకం వుందని, చైనా విషయంలో ఆయన హామీలలో కూడా నమ్మకం వుందని మావో చెప్పినట్లు తెలుస్తున్నది.

ఇంతకు ముందు డాక్టర్ కిస్సింజర్ చైనా ప్రధాని చౌఎన్‌లైతో మూడున్నర గంటల సేపు ముచ్చటించారు.

ఎక్సయిజు ఇన్‌స్పెక్టరు, ఇద్దరు పిల్లలు గోదావరిలో మరణం

(ప్రత్యేక విలేఖరి)

హైదరాబాద్, నవంబరు 13: కేంద్ర ఎక్సయిజు ఇన్‌స్పెక్టరు శ్రీ పద్మారావు, ఆయన కుమారుడు 11 ఏండ్ల అశోక్, కుమార్తె 15 ఏండ్ల పుష్పలత గత శనివారంనాడు ఖమ్మంజిల్లా కుక్కూరువద్ద గోదావరి నదిలో కొట్టుకొనిపోయి మరణించారు.

శ్రీ పద్మారావు, భార్య ఇద్దరు పిల్లలతో కార్తీక పౌర్ణమికి స్నానం చేసేందుకు అక్కడికి వెళ్ళారు.

కుమారుడు అశోక్ మొదట్లో నీళ్ళలోకిదిగి, నీటి చేగానికి కొట్టుకొనిపోయాడు. తమ్ముడిని రక్షించటానికి నదిలోకి దూకిన పుష్పలతను గూడా నది లాగివేసింది.

పిల్లలిద్దరూ కొట్టుకుపోవటం చూసిన శ్రీ పద్మారావు వారిని రక్షించేందుకు నీటిలోకి దిగి అదే దుర్గతిపాలయాడు దగ్గరలో నుంచొని వున్న ఒకవ్యక్తి శ్రీ పద్మారావును రక్షించ ప్రయత్నించాడు గాని ఫలితం లేకపోయింది.

శ్రీ పద్మారావు, అశోక్‌ల శవాలు నిన్న దొరికాయి. పుష్పలత శవం కోసం ఇంకా వెదుకుతున్నారు.

సత్యవతి హత్య కేసు

నందిగామ కాలేజి విద్యార్థి అరెస్టు

విజయవాడ, నవంబరు 13: గతనెల ఇక్కడ జరిగిన చుక్కపల్లి సత్యవతి హత్యతో సంబంధం వున్నదనే ఆరోపణపై, నందిగామ యస్.టి.ఆర్. కళాశాల బి.కాం. విద్యార్థిని పోలీసులు ఆదివారంనాడు అరెస్టుచేశారు. నిందితుడి వయస్సు 23 ఏండ్లు.

ఈ హత్యలో భాగస్వామి అయిన మరొక వ్యక్తిని గూడా నిన్న అరెస్టు చేసినట్లు, రాత్రి పట్టణ పోలీసు డివ్యూటీ సూపరింటెండెంటు శ్రీ మురళీధర్ పత్రికల వారికి చెప్పారు.

4,500 ఎలువచేసే నగలు, రూ 5 వేల నగదు తీసినట్లు నిందితులు ఒప్పుకున్నారని, వారినుండి రూ 400 నగదును, కొన్ని నగలను స్వాధీనం చేసుకున్నామని ఆయన చెప్పారు.

నిందితులిద్దరూ నిర్బంధంలో వుంచబడ్డారని దర్యాప్తు కొనసాగుతున్నదని శ్రీ మురళీధర్ చెప్పారు.

కూలి చెల్లింపులో మోసం: నగర ఉద్యోగుల సస్పెన్షన్

మదరాసు, నవంబరు 13: కార్పొరేషన్ విద్యుచ్ఛక్తిశాఖ రోజుకూలీల హాజరు పట్టీలు తయారు చేయడంలో అవకతవకల మూలంగా ఒక అసిస్టెంటు ఇంజనీరు, మరో సూపర్‌వైజరుతో సహా కొందరు ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తాత్కాలికంగా తొలగించడం జరిగింది.

దొంగపేర్లతో కూలి బట్వాడా చేసినట్లు అందిన ఫిర్యాదులు తమ పరిశీలనలో ఉన్నాయని తాత్కాలిక కమిషనర్ శ్రీ కరువన్ పత్రికల వారికి తెలియజేశారు. ఇందువల్ల కార్పొరేషన్‌కు ఎంతవరకు నష్టం వచ్చిందో ఇంకా తేలలేదని ఆయన అన్నారు.

రోజుకూలి చెల్లించడంలో ఇటువంటి అక్రమాలు జరగకుండా చూచేందుకుగాను తగు చర్యలు తీసుకోడం అయిందని ఆయన చెప్పారు. ఇకముందు అసిస్టెంటు ఇంజనీర్లు, అసిస్టెంటు రెవిన్యూ అధికారులు కూలీ చెల్లిస్తారని, కూలీలను గుర్తించే బాధ్యత వారు ఎగిస్తారని ఆయన పేర్కొన్నారు.

కూలీ చెల్లించడానికి ఉద్దేశించిన ఈ కొత్త పద్ధతికి నిరసనగా 40, 50 మంది కార్మికులు నిన్న మధ్యాహ్నం రిప్పన్ భవనం ఎదుట ప్రదర్శన జరిపారు. వారిలో కొందరు నినాదాలు చేస్తూ కమిషనరు గది తలుపు అద్దం ఒకటి పగులగొట్టారు. వెంటనే పోలీసులను పిలవడంతో పరిస్థితి సద్దుమణిగింది.

అక్టోబరు 30 న జరిగిన నగర కౌన్సిల్ సమావేశంలో హాజరు పట్టీలు తయారు చేయడంలో అవకతవకలు జరిగాయని ఫిర్యాదు చేశారు. వెయ్యి దీపాల ప్రాంతంలో వీధి దీపాలకుగాను ఒక్కొక్కదానికి రు. 4680 ఖర్చయ్యే ఆరు సథకాలు 1972 లో మంజూరయినాయనీ, మరి ఏమీ జరగకపోయినా జరిగినట్లు అంగీకరించి డబ్బు చెల్లించడం జరిగిందని మరో సభ్యుడు ఫిర్యాదు చేశారు.

నగరంలో కిరోసిన్ లీటరు 85 పైసలు

మదరాసు, నవంబరు 13: కిరోసిన్ చిల్లర ధర నగరంలో లీటరు కి 85 పైసలకు తగ్గించినట్లు పౌర సరఫరాల కమిషనర్ శ్రీ రామ్‌చందర్ తెలియచేశారు.

నవంబరు 8న భారత ప్రభుత్వం కిరోసిన్‌పై ఎక్సైజు సుంకం 10 పైసలు తగ్గించిన సంగతి తెలిసిందే.

రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కూడా కిరోసిన్ ధర 10 పైసలు తగుతుంది.

కమలాపురం, నవంబరు 13: ఇక్కడ రైల్వే స్టేషన్‌లో జనతా, ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగి వెళ్ళే ఏర్పాటు జరిగింది. శనివారం 8 నుండి యీ ఏర్పాటు అమలులోకివచ్చింది.

ఇందుకు సంబంధించిన స్థానిక పంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ సెంగిలి సుబ్రహ్మణ్యం రైల్వే స్టేషన్ ఉద్యోగులకుతేనీటి విందు చేశారు.

మేయరుగా శ్రీజేసుదాస్ ఎన్నికయే సూచన

మద్రాసు, నవంబరు 13: ఈ నెల 27 వ తేదిన జరుగబోయే మద్రాసు మేయర్ ఎన్నికలలో డి. యం. కె. కౌన్సిలర్ శ్రీ ఎం. ఎ. జేసుదాస్ కొత్త మేయరుగా ఎన్నికయే అవకాశం వున్నది.

73—74 సం. మేయర్ పదవి రొటేషన్ పద్ధతిప్రకారం ఒక క్రిస్టియనుకు రావలసివున్నది. మొత్తం 129 మంది సభ్యులుగల కౌన్సిల్‌లో డి. యం. కె. బలం 58 మాత్రమే. ముస్లింలీగు సభ్యులు 7 గురు, ఇతర చిన్న పార్టీల సభ్యుల మద్దతు వలన డి. యం. కె. అభ్యర్థికి 66 వోటు వరకు వచ్చే అవకాశం వున్నది.

డి. యం. కె. కు చెందిన ఇద్దరు క్రిస్టియన్ కౌన్సిలర్‌లలో ఒకరైన శ్రీ మోజెస్ 1965—66 సం. లో మేయర్ పదవి అలంకరించి వున్నందున ఈసారి రెండవ సభ్యుడు శ్రీ యం. ఎ. జేసుదాస్ మేయర్ కాగలరని భావించవచ్చు.

ఎరువుల సప్లయిలో భారత్‌కు ప్రాధమ్యత బల్గేరియా హామీ

న్యూఢిల్లీ, నవంబరు 13: ఎరువుల సప్లయి విషయంలో భారతదేశానికి ప్రాధమ్యత ఇవ్వగలనని, ఇతర అవసరాల విషయంలోగూడా సాధ్యమయినంత సహాయం చేయగలనని బల్గేరియా నిన్న ఇక్కడ వాగ్దానం చేసింది.

1974 సం. నికి కొత్తవాణిజ్య ఒప్పందం కుదుర్చుకొనేందుకు, భారత్ అధికారులు, ఆరుగురు సభ్యుల బల్గేరియన్ ప్రతినిధివర్గం మధ్య నిన్న లాంచన చర్చలు ప్రారంభమయినప్పుడు ఈ హామీ ఇవ్వబడింది.

బల్గేరియన్ ప్రతినిధివర్గానికి విదేశ వ్యాపారశాఖ ఉపమంత్రి శ్రీ యమ్. వ్లాడిమిర్ (గాంల్ చలోవ్ నాయకత్వం వహిస్తున్నారు. ఈ ప్రతినిధివర్గం వారం రోజులు భారత్‌లో వుంటుంది.

భారత్ — బల్గేరియాలమధ్య 1960 సం.లో రూ. 82 లక్షలువున్న వ్యాపారం 1972 నాటికి రూ. 24.65 కోట్లకు పెరిగింది. 1973 సం. నాణ్యాన్ని ఒప్పందం ఉభయదేశాలమధ్య రూ. 66 కోట్ల వ్యాపారం జరగగలదని అంచనా వేసింది.

ప్రపంచ వ్యాప్తంగావున్న ఎరువుల కొరత వలన భారతదేశం ఈ రంగంలో తన అవసరాలకు తగిన సప్లయి పొందటం ప్రస్తుతం కొంత కష్టంగా వున్నది.

బొగ్గుగనుల జాతీయంలో వెనుకంజ లేదు: శ్రీ పాయ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబరు 13: బొగ్గు గనుల జాతీయం చేసే విషయంలో వెనుకంజ వేయడం ఉండదని ఉక్కు, గనుల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ నేడు స్పష్టం చేశారు

రాజ్యసభలో మాట్లాడుతూ ఆయన యావత్తు బొగ్గు పరిశ్రమను ఆధునిక పద్ధతులలో పునర్నిర్మించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు.

బొగ్గు గనులను జాతీయం చేయడం వల్ల ఉత్పత్తి ఎంత మాత్రం దెబ్బతిన లేదని, పైచెచ్చు జాతీయం చేయబడిన తర్వాత ఉత్పత్తి 720 లక్షల టన్నుల నుండి 750 లక్షల టన్నులకు పెరిగిందని ఈ ఏడాది ఉత్పత్తి ఎనిమిది కోట్ల టన్నులకు పెరుగుతుందని ప్రభుత్వం అనుకుంటున్నదని ఆయన తెలియజేశారు.

దేశంలో ముఖ్యంగా ఢిల్లీలో ఏర్పడ్డ తీవ్రమైన బొగ్గు కొరతపై ఒకసావధాన తీర్మానం లేవదీయబడింది. తీర్మానంపై జరిగిన చర్చలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ పాయ్ ఈ విషయాలను తెలియజేశారు.

బొగ్గు కంట్రోలరు కార్యాలయం ఏర్పడినికి నిధులను సేకరించే 'రాయల్టీ'గా ఉన్నదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎ. జి. కులకర్ణి అరోపించారు.

ఈ విషయమై తమకేమీ తెలియదని, ఇప్పుడు సభ్యుడు ఈ విషయాన్ని ప్రస్తావించారు కాబట్టి తాము శ్రద్ధ వహిస్తామని శ్రీ పాయ్ తెల్పారు.

ఈ బొగ్గు మున్నగు ఇంధనాల కొరతవల్ల రాజధానిలో తీవ్రమైన ఇబ్బంది ఏర్పడినట్లు మంత్రి అంగీకరించారు. రాజధానికి బొగ్గు తగినంత సప్లయ్ అయ్యేట్లు చూడబానికి తాము శాయశక్తులా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

విజయవాడలో ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్ అరెస్టు

విజయవాడ, నవంబరు 12: ఇప్పుడు ఆరవ టవున్‌కి చెందిన ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్‌ని అవినీతినిరోధకశాఖ అధికారులు అరెస్టుచేశారు.

పై ఇరువురు హెడ్ కానిస్టేబుల్స్ ఒక స్థానిక టీస్టాల్ యజమానుండి ఒక పిటిషను విచారణలో సహాయం చేసే నిమిత్తం రు. 1000 లు లంచం తీసుకున్నట్లు ఆరోపించబడింది. వీరిరువురిని స్థానిక జడ్జీ లాడ్జింగులో అవినీతి నిరోధకశాఖ డి. ఎస్. పి. శ్రీ నారాయణరావు దేశ్‌ముఖ్ బృందం అరెస్టుచేసి, వారి నద్దనుండి లంచంగా తీసుకున్నట్లు చెప్పబడుతున్న రు. 1000 లు స్వాధీనం చేసుకున్నారు.

ధరల పెరుగుదలపై అభిశంసన తీర్మానం ఓటమి

న్యూఢిల్లీ, నవంబరు 12: ధరల పెరుగుదలపై ప్రభుత్వాన్ని అభిశంసించడానికి ప్రతిపక్షాలు తీసుకువచ్చిన ఏకవాక్యతీర్మానం నిన్న లోక్‌సభలో 132—39 వోట్ల తేడాలో వీగిపోయింది.

నిన్న పార్లమెంటు శీతాకాలపు సమావేశం ప్రారంభమైన తొలిరోజున ప్రతిపక్షాలు ధరల పెరుగుదల గురించి ప్రభుత్వంపై నిశిత విమర్శ వర్షాన్ని కురిపించగా ప్రభుత్వం పంటలు బాగా పండినందువల్ల వచ్చేఏడు ధరల పరిస్థితి మెరుగుపడవచ్చునన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసింది.

శ్రీ ఎస్.ఎం. బెనర్జీ ప్రతిపాదించిన ఈ తీర్మానంపై 5 గంటలసేపు చర్చజరిగింది. ఈ చర్చకు అర్థికమంత్రి శ్రీ వై.బి.చవాన్ సమాధానం చెప్పుతూ, గత సంవత్సరం కొన్ని నష్టాలు లభ్యం కానందువల్ల నాటి ధరలు పెరిగాయని, ఈ ఏడు ఆ వస్తువుల ధరలు తగ్గుతున్నాయని, పరిస్థితులు కొంతవరకూ మెరుగుపడినాయని, ముందు ముందు మరింత మెరుగువడగలవని వివరించారు.

అయితే పెట్రోలియం రసాయనాలమంత్రి శ్రీ డి.కె.బారువా పెట్రోలియం వస్తువుల ధరలు మరింత పెరగవచ్చునని పేర్కొనగా, కూడాయిలు ధరలు పెరుగుతున్నాయని, మళ్ళీ ఇంకోసారి పెట్రోలుధరలు పెంచడం తప్పనిసరి కావచ్చునని ఆయన సూచించారు.

ప్రతిపక్షం వారి విమర్శలకు సభలో ముగ్గురుమంత్రులు శ్రీ చవాన్, శ్రీ బారువా, వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ పి.పి.షిండే, అనేకమంది కాంగ్రెస్‌సభ్యులు సమాధానం చెప్పారు. శ్రీ చవాన్ సమాధానం చెప్పుతూ వుండగా పలువురు ప్రతిపక్ష సభ్యులు అడ్డు తగిలారు.

ఆహారధాన్యాలు, వంటనూనెలు, కిరసనాయిలు, పెట్రోలు, డీసెలు, సిమెంటు వంటి వస్తువుల ధరల పెరుగుదలను ప్రతిపక్ష సభ్యులు నిశితంగా విమర్శించారు.

సమాధానం చెప్పిన మంత్రులందరిలోకి శ్రీ షిండే భవిష్యత్తును ఉజ్వలంగా అభివర్ణించారు.

ఈసంవత్సరం వ్యవసాయం బ్రహ్మాండంగా సాగినదని, స్వాతంత్ర్యం వచ్చినతరువాత వ్యవసాయోత్పత్తిలో ఇంత బ్రహ్మాండమైన అభివృద్ధి చూపిన సంవత్సరం మరొకటిలేదని, దీని ఫలితం ధరలమీద కనిపించగలదని ఆయన చెప్పారు.

శ్రీ చవాన్ తాము ధరలు బాగా తగ్గిపోతాయని హామీఇవ్వలేమని, వస్తుతదారణిబట్టి చూస్తే ధరలు నింకడగా వుంటాయని చెప్పగలమని అన్నారు.

పెట్రోలియం వస్తువుమీద వేసిన కొత్త సుంకాల మూలంగా వచ్చిన ఆదాయంలో కొంతభాగం సట్టడా ప్రాంతాలలో వజారవాణా సౌకర్యాల అభివృద్ధికి వినియోగింపబడగలదని శ్రీ చవాన్, శ్రీ బారువా సభ్యులకు హామీ ఇచ్చారు.

శ్రీ చవాన్ తమ సమాధానంలో ప్రభుత్వం దేశంలో రాజకీయ స్థిరత్వాన్ని పరిరక్షిస్తోందని, ఈ స్థిరత్వం ద్వారా వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తిని శక్తిని బలపరచడానికి కృషిచేస్తోందని ఆయన చెప్పారు. ప్రజల మద్దతుతో తిరిగి ఒకవిధమైన విశ్వాసం నిర్మితమౌతోందని, అదే ప్రతిపక్షాలకు ఇబ్బందిగా వున్నదని శ్రీ చవాన్ విమర్శించారు.

శ్రీ ఎస్.ఎం. బెనర్జీ, శ్రీ అతల్ బిహారీవాజ్‌పాయీ ప్రభుత్వం ధరల పెరుగుదలని ఆపు చెయ్యలేకపోతే రాజీనామా చెయ్యాలని కోరారు. శ్రీ ఎస్.ఎం.బెనర్జీ (సం.కాం) శ్రీ పిలూమోదీ(స్వ) ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను పాడుచేసిందన్నారు. దేశం ఇప్పుడు వున్న స్థితికి ఘోరం ఆర్థికమంత్రి అయితే రాజీనామా చేసివుండేవాడన్నారు.

కాంగ్రెస్ సభ్యులు ప్రస్తుతపు ఆర్థిక క్లిష్టపరిస్థితిని ప్రతిపక్షాలు స్వప్రయోజనానికు వాడుకోవాలని చూస్తున్నాయని ఆరోపించగా, మార్క్సిస్టుసభ్యుడు దశరథ్‌దేవ్ ధరల పెరుగుదలకి పార్టీ ఎన్నికల ప్రచారానికి నిధులు అవసరం కావడమే కారణమన్నారు. డి.ఎం.కె. సభ్యుడు శ్రీ బి. విశ్వనాథన్ ధరలను తగ్గించడానికి బదులు పెంచుతున్న ప్రభుత్వాన్ని ప్రపంచం యావత్తు నిరసించాలన్నారు ఉత్తరప్రదేశ్‌లో జరుగనున్న ఎన్నికలలో ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టడానికే ప్రభుత్వం పెట్రోల్ ధరలను పెంచిందని శ్రీ మధులిమాయ్ (సో) ఆరోపించారు.

పెట్రోలు ధరల పెరుగుదల గురించి శ్రీ

గంటల పంచాంగం

ప్రమాది సం. కార్తీక బహుళ చవితి 1973 నవంబరు 14 బుధవారం బహుళ చవితి ఉ. 7–56 ఏష్యా నంచమి తె. 5—15, ఆర్ద్రా వ.2–24 వర్జ్యం రా. 1–27 ల 2–55 కు.

1973 నవంబరు 15 గురువారం బ. షష్ఠి రా. 2–53, పునర్వసు వ. 12–31, వర్జ్యం రా. 8–00 ల 9–30 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒకులేకుని యొకరింపం
బొరుల యుత్రేయమొ తమ ఎవనంబునకును దా
పొరులకు నవి సేయకునికి
సరాయణుడు; పరమ ధర్మునధమల కెల్లన్
(వేమనారకటము)

ప్రమాది సం. కార్తీక బహుళ చవితి
బుధవారం

ధరలు: ప్రభుత్వ వైఖరి

దేశంలో విపరీతంగా పెరిగి పోతున్న ధరలను గురించి మొన్న పార్లమెంటులో ప్రతిపక్షాల వారు వాయిదా తీర్మానం ద్వారా ప్రభుత్వాన్ని విశేషంగా విమర్శించారు. ఈవిమర్శలద్వారా, ధరలవిషయంలో ప్రభుత్వవైఖరి ఏమిటో తెలుసుకోగలమని వారిలో చివరైనా ఆశించి వుంటే అటువంటివారికి మిగిలినది అశాభంగమే. లోక్‌సభలో నాలుగు న్నర గంటలపాటు జరిగిన చర్చకు అర్థికమంత్రి శ్రీ చవాన్ ఇచ్చిన సమాధానంలో ధరల అదుపునకు ప్రభుత్వం తలపెట్టిన చర్యలను గురించి ఏ క్కడా వివరించలేదు. "ధరలు బాగా తగ్గుతాయని చెప్పలేను. పరిస్థితి కొంత బాగుపడింది. ఇంకా బాగుపడవచ్చునని" ఆ శాభావం మాత్రమే ఆయన వెల్లడించారు. ఇంతకుమించి చేయగలిగినది ఏ మీ లేదనే ఆయన మాటల అర్థమేమో తెలియదు. అదే అయితే ధరలను అదుపు చేయలేని ప్రభుత్వ అసమర్థతను అంగీకరించినట్లే అవుతుంది.

పోతే ఇప్పటిస్థాయిలో ధరలను స్థిరీకరించాలన్న ఉద్దేశ్యం ఉన్నట్లుగా శ్రీ చవాన్ సూచించారు. ఏడు పంటలు బాగా పండినందున ఇది సాధ్యం కావచ్చునని అర్థికమంత్రి ఆశిస్తున్నారు. ఇది వరలో పంటలు బాగా పండిన సంవత్సరాలలో కూడా పెద్ద మార్పేమీ కలిగించనందు వల్ల, ఆ అనుభవాన్నిబట్టి అర్థికమంత్రి ఆశాభావం ఎంతవరకూ ఫలిస్తుందో, ధరలు ఏ పాటి స్థిరపడగలవో చెప్పడం కష్టం. ఇప్పుడీ ధరలు ఇంతగా పెరగడానికి ఇటీవలి దుర్నిక్షమే కారణమని భావిస్తున్నారు. ఇది కొంతమటుకు నిజమే అయినా, ఇదొక్కటే కారణం కాదు. అక్రమ నిల్వలు, అధిక లాభార్జన తృష్ణ, ప్రభుత్వ దుబారా వ్యయం వల్ల ద్రవ్యోల్బణము, ఈ అన్నిటినీ మించి మామూలు డబ్బు కన్నా అధికంగా చెలామణి అవుతున్న దొంగడబ్బు, ఇవన్నీ అన్నిదస్తువుల ధరలు తారాస్థాయికి తాకేట్టు చేశాయి, చేస్తున్నాయి. ఈ సంగతి ప్రభుత్వానికి కూడా తెలుసు.

అయితే ఇంతవరకూ అక్రమ నిల్వదారులపై ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్ల ఫలితం కనిపించలేదు. ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఏదో కొంత వ్యయకర్తనం చేశాయి కాని ఉద్యోగుల వేతనాల పెంపుతో ఆ పొదుపు కాస్తా హరించుకుపోతోంది. దొంగడబ్బును దిగిలికి తీయడమన్నది జరగలేదు. బహుశా అది జరిగేపనికూడా కాదు. బ్యాంకుల పరపతిపై నిర్బంధాలు కూడా ఏమీ లేకపోవడంతో చలామణిలోవున్న డబ్బు తగ్గకపోగా మరింత పెరగటం కనిపిస్తున్నది.

ఈ పరిస్థితిలో ఆహార పంటలే గాదు, మరి ఉత్పత్తి పెరిగినా ఏ సరుకుం ధరలైనా నిలకడగా ఉండటం కష్టం. ధరలను ఇప్పటి స్థాయిలోనైనా స్థిరీకరించాలంటే ప్రభుత్వానికి ఖచ్చితమైన విధానము సంకల్పించిన చర్యలను అమలుజరిపి తీరాలన్న దృఢ సంకల్పం ఉండితీరాలి. అదిలేనంత కాలం ప్రభుత్వం ధరల విషయంలో ఏమి సాధించాలని ఆశించినా అది కేవలం ఆశగానే మిగిలిపోతుంది.

'ఆర్డినెన్సు ద్వారా పన్నులు': ఉభయ సభలలో విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 12 : పెట్రోలు, కిరోసిన్‌ల విషయంలో ఆర్డినెన్సు ద్వారా పన్ను విధించిన పద్ధతిని పార్లమెంటు ఉభయ సభలలోను ప్రతిపక్షాల సభ్యులు తీవ్ర అభ్యంతరం వెల్లడించారు.

ప్రభుత్వ చర్య "చాలా ఆనుచితం" అనీ, "ప్రజాస్వామ్య మౌలికతకు విరుద్ధం" అనీ వారు విమర్శించారు. పార్లమెంటులో తమ ఆమోదం లభిస్తుందన్న ధైర్యం కొద్దీ చేసిన పనిని, పది రోజులలో సమావేశం ప్రారంభమవుతోందన్న విషయం కూడా దృష్టిలో వుంచుకోకుండా ఆర్డినెన్సు జారీ చేసిందని అన్నారు.

లోక్‌సభలో శ్రీ ఎ. బి. వాజపాయీ (జ.సం.) శ్రీ ఎస్. ఎస్. మిశ్రా (కాం—సం) తదితరులు సభాపతి ఈ విషయమై తీర్పు నివ్వాలని సూచించారు. ఆర్డినెన్సులో ఎక్సయిజు డ్యూటీ విధించడం జరుగుతూ వుంటే ఎన్నో ఏడాదికి సంబంధించిన ఫైనాన్స్ బిల్లు సంగతి ఏమిటని శ్రీ నుధులిమాయే (సోష) ప్రశ్నించారు. విధాన్‌సభలలో బడ్జెట్ సమర్పణ అంటూ ఉండబోదని అన్నారు.

ఆగ్రహోదేశులయిన సభ్యుల నుద్దేశించి మాట్లాడుతూ సభాపతి శ్రీ ధిల్లాన్ తమ తీర్పు ప్రకటించడానికి మునుపు అసలు ప్రభుత్వం ఉద్దేశం ఏమిటో రేపు వివరించవలసిందిగా న్యాయశాఖ మంత్రిని కోరగలమన్నారు.

రాజ్యసభలో చెయిర్మన్ శ్రీ పాతక్ ఈ ఆర్డినెన్సు ద్వారా శాసనం ఎందుకు చేశారో, అంత అవసరం ఏమిటో ప్రకటన చేయవలసిందిగ ప్రభుత్వాన్ని కోరారు.

పార్లమెంటులో ప్రశ్నలకు ప్రత్యుత్తరాలు

మంత్రుల బంగళాల మరమ్మతు ఖర్చులు

న్యూఢిల్లీ, నవంబరు 12 : ఈ సంవత్సరం మార్చి 31 తో అంతమైన మూడు సంవత్సరాలలో మంత్రుల బంగళాలకు లేక ఫ్లాట్లకు రు. 1845247 పార్లమెంటు సభ్యుల బంగళాలకు లేక ఫ్లాట్లకు మరమ్మతుల కింద రు. 5792248 ఖర్చు చేయబడిందని కార్యక్రమాలు, గృహ నిర్మాణశాఖ సహాయమంత్రి శ్రీ హోంచెహాన్ నేడు లోక్‌సభలో శ్రీ శ్యామ్‌నందన్ మిశ్రాకు యిచ్చిన లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు.

కల్తీ నేరాలకింద శిక్షలు

ఢిల్లీలో గడచిన తొమ్మిది మాసాలలోను కల్తీ నేరాల కింద 176 మందికి శిక్షలు విధించబడ్డాయని లోక్‌సభలో నేడు తెలియజేయబడింది.

18 ఏళ్ళ సర్వీసున్న తాత్కాలిక కూలీలు

దక్షిణ రైల్వేలోని ఈరోడ్ వద్ద నిర్మాణాల శాఖలో 10 నుంచి 18 ఏళ్ల సర్వీసు గల తాత్కాలిక కూలీలు 16 మంది పని చేస్తున్నారని రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ మహమ్మద్ షఫీకురేషి నేడు రాజ్యసభలో శ్రీ భోలాప్రసాద్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

వాళ్ళ వేతరగతి ఉద్యోగాలలో చేర్చుకోటానికి వారికి గల అర్హతలను పరీక్షించేందుకుగాను యింధు నిమిత్తం నియమించబడిన ఒక సంఘం ముందు హాజరుకమ్మని కోరగా వారు హాజరు కాలేదని, అయితే ఖాళీలు వచ్చినప్పుడు వారి విషయం పరిశీలించటం జరుగుతుందనీ శ్రీ కురేషి చెప్పారు.

విదేశీ మందుల కంపెనీల ఈక్విటీ పెట్టుబడి

మూడు విదేశీ మందుల కంపెనీలు తమ విదేశీ ఈక్విటీ పెట్టుబడిని తగ్గించటానికి అంగీకరించాయనీ, అలాంటి మరో మూడు కంపెనీలు తమ విదేశీ ఈక్విటీ పెట్టుబడిలో భారతీయులను గూడా వాటాదారులుగా చేర్చుకోటానికి సుముఖం భావం కనబరచాయనీ పెట్రోలియమ్, కెమికల్స్ శాఖామంత్రి శ్రీ డి. కె. బారువా నేడు రాజ్యసభలో వెల్లడించారు.

నదీజలాల వివాదాల పరిష్కారానికి గడువు నిర్ణయించే తీర్మానం

న్యూఢిల్లీ, నవంబరు 12 : కావేరి,నర్మద, కృష్ణ , గోదావరి నదీజలాల వివాదాల పరిష్కారానికి ఖచ్చితంగా ఒక గడువు నిర్ణయింపబడటానికి ఉద్దేశింపబడిన ఒక తీర్మానం లోక్‌సభలో చర్చకు స్వీకరించబడింది. ఈ తీర్మానాన్ని శ్రీ ఎ. బి. వాజపేయీ (జ. సం.) ప్రతిపాదించారు.

తీర్మానంపై చర్చ ఎప్పుడు జరిగేదీ నేడు తేదీ నిర్ణయింపబడలేదు. ఈ తగాదాల పరిష్కారంలో ప్రభుత్వం చేస్తున్న తీవ్రమైన జాప్యం వల్ల వ్యామోహోత్పత్తి, విద్యుదుత్పత్తికి కలుగుతున్న నష్టం ఈ చట్ట తీర్మానం తీవ్రమైన ఆందోళనను ప్రకటిస్తున్నది.

కృష్ణ — గోదావరి నదీజలాల వివాదానికి సంబంధించిన వివారణ సంఘం ప్రస్తుతం కృష్ణా జలాల వివాదంపై నివేదికను తయారు చేయడంలో నిమగ్నమై ఉన్నదని, నివేదిక ఈ ఏడాది ఆఖరుకు సిద్ధం కాగలదని భావింపబడుతున్నదని నేడు రాజ్యసభలో ప్రకటించబడింది.

ఈ పని పూర్తయ్యాక నివారణ సంఘం గోదావరీ జలాల వివాదంపై వివారణ సాగిస్తుంది.

చెరువుల మరమ్మతుకు రైతుల విజ్ఞప్తి

వెంకటగిరి, నవంబరు 12: నిడిగల్లు ఎర్రచెరువు, గాజులపల్లె చెరువులకు అవసరమైన మరమ్మతులు చేయించాలని ఆ గ్రామాల రైతులు ఒక విజ్ఞాపనా పత్రంలో జిల్లా కలెక్టరును కోరారు.

ఎర్ర చెరువు క్రింద 500 ఎకరాలు, గాజుల పల్లె చెరువు క్రింద 220 ఎకరాలు ఆయకట్టు వుందని, యీ చెరువులతూములు కరకట్ట, వరవకాల్వల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వున్నదని వలితంగా కొన్ని సంవత్సరాలుగా పంటలు ఎండిపోతూ తాము చాలా యిబ్బందులకు లోనవుతున్నామని రైతులు విజ్ఞాపనా పత్రంలో తెలియజేసుకున్నారు. (స్వ. వి.)

పాండిచ్చేరిఎన్నికల్లో ఉభయ కాంగ్రెసులుఏకమయ్యే సూచన

న్యూఢిల్లీ, నవంబరు 13: పాండిచ్చేరి ఎన్నికలలో డి. ఎం. కె. ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కాంగ్రెసు (సంస్థ) కృషి చేస్తుందని పార్టీ అధ్యక్షుడు శ్రీ అలాంకో పెరాలా నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలియజేశారు.

పార్టీ కార్యవర్గం అట్లే నిర్ణయం తీసుకున్నట్టు అయన చెప్పారు. శ్రీ పెరాలా, శ్రీ కె. కామరాజులు సమిష్టిగా ఈ లక్ష్యానికి అనుగుణమైన విధానాన్ని రూపొందిస్తారు.

దీని అర్థం కాంగ్రెసులో చేతులు కలపడమేమో తమకు తెలియదని, ఆ విషయాన్ని పరిశీలించవలసి ఉన్నదని శ్రీ పెరాలా తెల్పారు.

శ్రీ కామరాజు ప్రధానమంత్రిని 15 వ తేదీన ఎదుర్కొంటున్నట్టు పత్రికలలో వచ్చిన వార్తలను గురించి ప్రస్తావించగా అవి కల్పితమైనవి అన్నారు. శ్రీ కామరాజుకే తెలియదని తాను అధికారపూర్వకంగా చెప్పగలనని శ్రీ పెరాలా తెలియజేశారు.

ఉత్తరప్రదేశ్‌లో ఫిబ్రవరిలో జరిగే శాసనసభ ఎన్నికలలో సీట్ల క్రయడానికి కాంగ్రెసు (సంస్థ) ప్రజాస్వామిక, లౌకిక పద్ధతుల మహాకాన్ని పంపాదించడానికి అత్యంతగా ఉన్నదని, ఈ లక్ష్యసాధనకు కృషి చేయడానికి పార్టీ కార్యవర్గం తరఫున, శ్రీ సి.బి. గుప్తాకు అధికారాన్ని ఇచ్చిందని, నిన్న యు. పి. సోషలిస్టు నాయకుడు శ్రీ రాజ నారాయణ్‌తో చర్చలు జరిగాయని ఆయన చెప్పారు.

కొన్ని పార్టీలకు 'సోషలిస్టు' అని పేరు పెట్టటం ఇష్టంలేక సోషలిస్టులు, అందువల్ల తాము సహకారాన్ని కోరుతున్న పార్టీల విషయంలో 'సోషలిస్టు' అనే పదాన్ని వదిలివేశామని ఆయన తెల్పారు.

కార్యవర్గం లోపు. పి. ఎన్నికల వ్యూహాన్ని రూపొందించి నిశ్చయించింది.

ఒరిస్సా ఎన్నికలలో కాంగ్రెసు (సంస్థ) ఉత్కళ కాంగ్రెసుకు సాయపడుతుందనీ, కాని తమ పార్టీ ఉత్కళ కాంగ్రెసు ఏర్పాటు చేసిన ప్రగతి పార్టీలో చేరదని శ్రీ పెరాలా తెల్పారు.

ప్రభుత్వ అధికారాలను వినియోగించుకుని, మన సమాజంలో ఉన్న ప్రతి చీలికను ఉపయోగించుకుని విస్తారంగా డబ్బు వసూలు చేసి యు. పి. ఎన్నికలలో తమ ప్రభావాన్ని చూపించడానికి పాలకపక్షం బహుగుణ మంత్రి వర్గాన్ని వెనకొల్పిందంటూ కార్యవర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

వేరొక తీర్మానంలో కార్యవర్గం నూనె ధరల పెరుగుదలను విమర్శించింది.

మా ఊరి సమస్య

రోడ్డు దుర్గతి

(10 రూ.లు బహుమతి పొందిన లేఖ)

మావూరు ఆర్. టి. సి. బస్సు వచ్చే దున్న రోడ్డుకు 10 మైళ్ళ దూరంలో వుంది. 1968 నుంచి అక్కడికి రోడ్డు వేస్తూనే వున్నారు. కట్టిన మోరీలు కూలిపోతున్నవి. వాటిపై సిమెంటు స్లాబువుండదు. దాని గుండా నడిచే ప్రజలు బాధ పడుతున్నారు.

ఆర్. ఉపేందర్‌రెడ్డి, కాటాపురం (గ్రా) ములుగు (తా) వరంగల్లు(జి).

సరైన వీధులు లేవు

మావూరిలో 500 ఇళ్లున్నాయి. అయినా సరైన వీధులు లేవు. శవాలను చిన్న సందుల గుండా తీసుకు పోవాలి. సందులోని ఇళ్ళ ఆవాసులు వీరిని నిరోధించడం తరుచుగా జరుగుతుంది.

ఆదారి రామకృష్ణ, అచ్చెయ్య గారి మమూరుడు, కొణితివాడ గవరపేట, భీమవరం (తా) ప. గో. జి.

వెల్లూరులో గుంపుల దాడులు

వెల్లూరు, నవంబరు 12: కమ్యూనిస్టులు, జిల్లా రైతుసంఘం సభ్యులు మొన్న రాత్రి యిక్కడ వాలాచోట్ల దాడులు జరిపి, 62 గ్రామాల అమ్మోనియాసల్ఫేటు, 16 బస్తాల సిమెంటు స్వాధీనం చేసుకున్నారు.

ఇందులో 13 గ్రామాల అమ్మోనియా సల్ఫేటు ప్రకాష్‌నగర్‌లోని సెంటెలవాడ ఇంటి నుండి స్వాధీనం చేసుకున్నారు.

ఎరువు, సిమెంటు స్వాధీనం చేసుకున్న తరువాత వారు జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ వాచ్. కె. బాబుకు తెలియజేశారు. వెంటనే తహసిల్దారు శ్రీ కె. రామమూర్తి, టవున్ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ కేశవరావు పోలీసులతో వెళ్లి చాలాచోట్ల మరి కొన్ని దాడులు జరిపారు. రాత్రి 1 గంట వరకు జరిగిన యీ దాడులలో వారికి శ్రీయుతులు జి. ఎ. పద్మనాభయ్య, పి.రామకోటయ్య, ఎం. శంకరయ్య తదితరులు సహాయపడ్డారు. 16 మంది రైతులుకూడా అప్పుడు అక్కడ వున్నారు.

ఈ సందర్భంగా డి. ఆర్. పి. ముందు కేసు దిఖల్ పరచడం జరిగింది.

మొన్న ఉదయం కమ్యూనిస్టులు, జిల్లా రైతు సంఘంవారి ప్రతినిధివర్గం జిల్లాకలెక్టరును కలుసుకొని ఎరువుల సులువుగా పంపిణీ చేసేందుకు ఐదు అంశాలు సూచించింది. వచ్చే ఏడాది కోటా ఎరువులను యిప్పుడే పంపిణీకి విడుదల చేయాలని ప్రతినిధివర్గం వారు కలెక్టరును కోరారు. అలా చేస్తే మొలగొలకుల వరి పైరు తరుణంలో వ్యవసాయపు పనికి యిబ్బందిపుండదని రైతులకు అసౌకర్యము వుండదని వారు చెప్పారు. (స్వ. వి.)

న్యూఢిల్లీ, నవంబరు 13: 1974 వ సంవత్సరం ఆఖరు వరకు దేశంలో ఎన్నికలన్నిటినీ నిలిపివేయాలనే ప్రతిపాదనేదీ ప్రభుత్వ పరిశీలనలో లేదని న్యాయ శాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నిన్న రాజ్యసభలో ఒకరి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

పార్లమెంటు భవనంలో టేప్ రికార్డర్లు: ప్రతిపక్షాల ఆరోపణ

న్యూఢిల్లీ, నవంబరు 12 : పార్లమెంటు సెంట్రల్ హాలు గూడచారులకు నిలయమైనట్లు, సభ్యుల సంభాషణలను రికార్డు చేసే టేప్‌లు అమర్చబడినట్లు ప్రతిపక్షాల వారు కొందరు చేసిన ఆరోపణలు గురించి వారు కోరుకున్న నివుణుల చేతనే పరీక్ష జరిపించడానికి తాము సిద్ధంగా వున్నామని సభాపతి శ్రీ ధిల్లాన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

పార్లమెంటు హాలులో అమర్చిన యంత్ర సాధనాలు విదేశ భాషలలో తర్జుమా చేయడానికి ఉపకరించేవేనని, ప్రతిపక్షాల వారు కోరితే వాటిని పిచ్చిన్నం చేయించవచ్చునని సూచించారు.

ఇంతకూ ఈ రకం పనులు అమెరికాలో ఏమయినా జరుగుతున్నదేమో కాని, మన దేశంలో మాత్రం ఈ బగ్‌లు వేర్వేరు చోట్ల అనేక మార్గాల ద్వారా కనుపిస్తూ వుంటాయి" అన్నారు.

శ్రీ ఎస్. ఎస్. మిశ్రా మొదట ఆ విధమయిన ఆరోపణ గావించారు. ఆయనతో పాటు మరికొందరు ప్రతిపక్ష సభ్యులు కూడా ఈ ఆరోపణను విచారించడానికి పార్లమెంటు సభ్యులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

జనసంఘం నాయకుడు శ్రీ ఎ. బి. వాజపేయీ సంభాషణలను టేప్ రికార్డు చేయడానికి మిని టేప్ రికార్డర్లు అమర్చబడినవని చెప్పారు. ఈ ఆరోపణను ఇంతవరకు ఖండించడం జరుగనే లేదని అన్నారు. ఆ సీటు శ్రీ మిశ్రా ఒకేసారి ఆయా భాషలలోకి తర్జుమా చేయగల యంత్ర సాధనాలను పెరికి వేయడం తమకు సమ్మతం కాదని చెప్పడం వినిపించింది.

19 న పార్టీ సమావేశం?

హైదరాబాద్, నవంబరు 12 : నూతన మంత్రివర్గానికి నాయకత్వము వహించే నాయకుని ఎన్నుకునేందుకు రాష్ట్ర కాంగ్రెసు శాసనసభ పక్షము యీ నెల 19వ తారీఖున వస్తుందని యిక్కడ తెలియవచ్చింది

రాష్ట్ర గవర్నర్ల సమావేశంలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ గవర్నరు యీనెల 21న యిక్కడి నుండి ఢిల్లీ వెడుతున్నారు. రాష్ట్ర కాంగ్రెసు శాసనసభా పక్ష సమావేశపు తేదీ నిర్ణయించబడినట్లు తెలుస్తోంది.

సమావేశానికి కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శులలో ఒకరు హాజరవుతారని, యీసమావేశంలోనే రాష్ట్ర నాయకుని పేరు ప్రకటించబడుతుందని, సమావేశం ప్రారంభమవుడానికి కొంచెము ముందుగా నాయకుని పేరును ప్రధాని టెలిఫోన్ ద్వారా శ్రీ స్వరణ్‌సింగ్‌కి తెలియజేస్తారని యిక్కడ రాజకీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ప్రధాని నిర్ణయానికి కట్టుబడి వుంటామని అన్నివర్గాల శాసన సభ్యులు హామీ యిచ్చి వున్నారు గనుక నాయకత్వానికి పోటీని గురించిన పూహాగానాలు నిరాధారములని కూడా చెప్పబడుతున్నది.

తుపాకితో పోలీసు కానిస్టేబుల్ ఆత్మహత్య

హైదరాబాద్, నవంబరు : 3 ఒంగోలు జిల్లా, అద్దంకి పోలీసు స్టేషనులో కావలి డ్యూటీలోవున్న ఒక పోలీసు కానిస్టేబుల్ ఆదివారంనాడు తుపాకితో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

తుపాకి చివరను మెడకు నొక్కిపట్టి, కాలిబొటనవేలితో ట్రిగర్ నొక్కి ఆత్మహత్య చేసుకున్నట్లు ఇక్కడకు అందిన అధికార వర్తమానంబట్టి తెలుస్తున్నది. ఆ కానిస్టేబులు అక్కడికక్కడే మరణించాడు.

వచ్చే ఐదేళ్లలో మరి 40 లక్షల టన్నుల ముడిచమురు ఉత్పత్తి

న్యూఢిల్లీ, నవంబరు 13 : దేశములో ప్రస్తుతం 80 లక్షల టన్నుల ముడిచమురు ఉత్పత్తి అవుతున్నదని, వచ్చే ఐదేండ్లలో యీ ఉత్పత్తి 120 లక్షల టన్నులకు పెరుగుతుందని, యీ అధికోత్పత్తిని సాధించవచ్చునని భారత, రష్యా నిపుణులు అంచనా వేశారని పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ డి.కె. బారువా నిన్న రాజ్యసభలో చెప్పారు.

భూగర్భంలో చాలా లోతుకు రంధ్రాలువేసి రిగ్గులను రష్యా తదితర దేశాల నుండి తెప్పించుకోవడం జరుగుతుందని, యిందుకుగాను అర్థర్లు కూడా యివ్వడమైనదని, దేశంలోను, తీరప్రాంతాలలోను, ఏజేశాలలోను చమురు అన్వేషణ కృషి ఉధృతం చేయబడుతుందని ఆయన శ్రీ శ్యామ్‌లాల్ గుప్తకు సమాధానంగా చెప్పారు.

ఇరాక్‌లో ఆ దేశపు సహకారముతో చమురు, కోసం అన్వేషణ వచ్చేనెల ప్రారంభంచడం జరుగుతుందని, అల్జీరియాలో కూడా యిదే విధంగా చేసేందుకు ఆ దేశంలో సంప్రతింపులు జరుగుతున్నాయని ఆయన చెప్పారు.

చమురు సరుకులకు రేషనింగ్ పెట్టడంవలన దేశంలో అవసరాలను పూర్తిగా తీర్చేందుకు తగినంత సరుకు నిల్వవుందని మంత్రి వ్రాతమూలకంగా యిచ్చిన సమాధానంలో హామీయిచ్చారు చమురు విషయంలో మొత్తం మీద కొరత వస్తుందని అనుకోవడంలేదని, అంటే నడిమేలు, విద్యుత్ 'కోత'లు తదితర కారణాలవల్ల కొన్ని చోట్ల స్థానికంగా చమురు కొరతలు ఏర్పడవచ్చునని, మున్ముందు అవసరాలకు, దేశంలో లభ్యమయ్యే చమురుకు సుధ్ధ ఏర్పడే తేడాను పూర్తిగా భర్తీ చేసుకోవడానికి వీలుగా దిగుమతులు చేసుకోవడానికి యీవారకే ఏర్పాట్లు జరిగాయని అయన తెలిపారు జేశారు.

ప్రభుత్వము పెట్రోలు, కిరోసిన్ ధరలు బాగా పెంచినందుకు ప్రతిపక్ష అవారంలో తమ నిరసనను తెలియజేశారు.

ముడిచమురు దిగుమతి బిల్లు గత ఏడాది రు. 200 కోట్లుగా వుండినదని, ఈ ఏడాది యీ బిల్లు రు. 500 కోట్లకు పెరుగుతుందని ధరల పెచ్చింపు వలన పెట్రోలు వాడకం ఆగిపోవచ్చునని మంత్రి చెప్పారు.

పెట్రోలుధర పెంచడాన్ని అధికార పక్షం సభ్యుడు శ్రీ క్రిషన్‌కాంత్ ఖండించారు.

ఇది ఆర్థిక వ్యవస్థపై జరిపిన ఒక 'దగా' అన్నారు.

పెట్రోలుపై అదనంగా ఒక రూపాయి ఎక్సైజు సుంకం విధింపును ప్రతిపక్ష సభ్యులు ఆక్షేపించారు. ఇందువలన మొత్తం మీద ధరల స్థాయి పెరుగుతుందన్నారు.

ఒక లీటరు పెట్రోలు ధరలో నష్టం ఎంతో మంత్రిసభ్యులకు తెలియజేయలేకపోయారు, పశ్చిమఆసియా దేశాలనుండి ముడిచమురు సరఫరాలో ఏమీ యిబ్బంది లేదని, భారత్‌కు ఆయిల్ సరఫరాలో 'కోత' వుండదని సౌదీ అరేబియా తెల్పిందని ఆయన అన్నారు.

పెట్రోలుధర హెచ్చింపు వలన కార్బన్ వాడే నాలికి మాత్రమే దెబ్బ అని మంత్రివాదాన్ని సభ్యులు సవాలు చేశారు. పెట్రోలు వాడకం తగ్గకపోతే, యిక ం తేడాపోయినా రేషనింగ్ అమలు జరుగవలసి రావచ్చునని శ్రీ బారువా అన్నారు. ప్రస్తుతానికి దేశంలోని విదేశీచమురు శుద్ధికర్మాగారాలను జాతీయం చేసే ప్రతిపాదన లేదన్నారు.

శ్రీ మహావీర్‌త్యాగి, శ్రీ లోకనాథ్‌మిశ్రా పెట్రోలు, కిరోసిన్‌లపై ఎక్సైజు సుంకాల విధింపును "అసంబంధ బడ్జెట్"గా అభివర్ణించారు. ఈ బడ్జెట్‌ను పార్లమెంటుకు సమర్పించడానికి బదులు ప్రభుత్వము ఆర్థిక నివేదికలకు పూనుకోవడాన్ని వారు ఆక్షేపించారు.

పెట్రోలుపై కొత్తగా విధించిన ఎక్సైజు సుంకము తగ్గించవలసిందిగా జరుగదని చెప్పుతూ పెట్రోలియం సరుకుల ధరలను నిర్ణయించే పద్ధతిని నిర్ణయించడానికి ప్రభుత్వము ఒక నిపుణుల సంఘాన్ని నియమిస్తుందని మంత్రి చెప్పారు.

అధిక ధరలకు నిరసనగా మహారాష్ట్ర అసెంబ్లీ వాయిదా

నాగపూర్, నవంబరు 12 : మహారాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీ 5 వారాల శీతాకాలపు సమావేశం ప్రారంభమయిన 20 నిముషాలలో నేడు వాయిదా వేయబడింది. రాష్ట్రంలో అత్యవసర వస్తువుల కొరత, అధిక ధరలు నిరసన తెల్పాలన్న ప్రతిపక్షాల కోర్కె ప్రకారం ఈ చర్య తీసుకోవబడింది.

సభలోని వివిధ పక్షాల నాయకుల అభిప్రాయాలను విన్న అనంతరం స్పీకర్, శ్రీ ఎస్. కె. వాన్‌కేడి రేపు మధ్యాహ్నం 12 గం.ల వరకు సభను వాయిదా వేసినట్లు ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్‌లో పేదల ఇళ్ళ స్థలాల ప్రాజెక్టుకు స్వస్తి

న్యూఢిల్లీ, నవంబరు 12 :— ఆంధ్రప్రదేశ్‌లో పేదలకు, వ్యవసాయ కూలీలకు అభివృద్ధిపరచిన ఇళ్ల స్థలాలను సమకూర్చటానికి రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలో వేటినీ భారత ప్రభుత్వం యింతవరకు మంజూరు చేయలేకపోయిందని కార్యక్రమాలు, గృహనిర్మాణ శాఖ సహాయ మంత్రి నేడు లోక్‌సభలో లిఖితపూర్వకంగా యిచ్చిన ఒక సమాధానంలో వెల్లడించారు.

కేంద్ర సహాయానికి ప్రధాన నిబంధన అయిన శాసనాన్ని రాష్ట్ర ప్రభుత్వం యింతవరకు చేసి వుండలేదని ఆయన చెప్పారు.

అంతేగాక, యీ విషయంలో రాష్ట్రాలకు సహాయం కోసం బడ్జెట్‌లో కేటాయించిన మొత్తాన్ని పొదుపు చర్యగా తగించిన కారణంగా కొత్త వాగ్దానాలు చేయటం సాధ్యం కాదని గూడా మంత్రి వివరించారు.

నాగపూర్ బంధ్: ప్రజా జీవితం స్తంభన

నాగపూర్, నవంబరు 12: నాగపూర్ నగరంలో నేడు 'బంధ్' జరగటంవల్ల ప్రజా జీవితం స్తంభించిపోయింది.

నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నందుకు, యీ పెరుగుదలను ప్రభుత్వం అదుపు చేయనందుకు నిరసనగా జనసంఘం బంధ్‌కు పిలుపుయివ్వగా, మహా విదర్భ సమితి, యీ కోర్కెలతోపాటు, ప్రత్యేక విదర్భ నిర్మాణాన్ని కోరుతూ పిలుపు యిచ్చింది.

రోడ్డు రవాణాసంస్థ బస్సులన్నీ నిలిచిపోయాయి. ఉదయం నడిచిన కొద్దిబస్సులు, రాళ్ళు రువ్వటం, పెట్రోలుపంపు గాలి తీయటం లాంటి సంఘటనల మూలంగా తరువాత ఉపసంహరించబడ్డాయి.

వ్యాపార సంస్థలన్నీ మూసి నిలిపివేశాయి. కొన్ని బ్యాంకులు గూడా మూసివేయబడ్డాయి. విద్యార్థులు చాలా తక్కువ సంఖ్యలో తరగతులకు హాజరైనట్లు వార్తా సంస్థలు పేర్కొన్నాయి.

సిటీ పోలీసులు ముందు జాగ్రత్తకోసం అసాంఘికశక్తులుగా అభివర్ణించబడిన దాదాపు 150 మందిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

చిత్తూరు సబ్—జైలు నుండి ఖైదీ పరారీ

హైదరాబాదు, నవంబరు 12: చిత్తూరు సబ్ జైలు నుండి ఒక ఖైదీ నిన్న తప్పించుకుని పారిపోయినట్లు యిక్కడికి అందిన అధికార వార్తను బట్టి తెలుస్తున్నది.

కొచ్చిన్ వాసియైన యీ ఖైదీ పేరు రాజన్. అతనిపై కేసు విచారణలో వున్నది.

సుందరకాండ

యామిజాల పద్మనాభస్వామి

39 వ సర్గ

తా హి పీడా నరవరా
సమితా రామలక్ష్మణౌ
ఆగమ్య నగరీం లంకాం
పాయకైర్వధవిహ్వలః 42

వీరాగ్రేసరులు ఆ అన్నదమ్ములు రామ లక్ష్మణులు వచ్చి యీ లంకను తీవ్ర బాణాగ్ని జ్వాలలతో భస్మీపటలం చేస్తారు.

సగణం రావణం హత్వా
రాఘవో రఘువందనః
త్వామాదాయ వరారోహే !
స్వపురీం ప్రతియాస్యతి 43

రఘురాముడు రాక్షస గణముతో సహ రావణుణ్ణి హతమార్చి నిన్ను తీసుకుని అయోధ్యకు వెళ్ళుతాడు.

తదాశ్వసిహి భద్రం తే
భవ త్వం కాలకాంక్షిణీ
న చిరాత్ ద్రక్ష్యసే రామం
సజ్జలంత మివానలమ్ 44

కనుక ధీరవుండి నీవు నీకు మేలగుగాక ! ఎంతో కాలం అక్కరలేదు. ప్రజ్వలిస్తూన్న అగ్నిలాగా దివ్య శర సంపదకల రాముణ్ణి త్వరలో చూడగలవు. (రావణుని నిర్బంధములో ఉన్నాది సీత—అని తనవల్ల తెలియగానే కోపంతో దుర్భిక్ష్య ఉవుతాడు, అ

నవంబర్ 16 విడుదల!
ఉదయం ఆటలో
శ్రీకళానిలయా వారి
మేమూ మనుషులమే!
నిర్మాత: వాసంతి B.A. దర్శకత్వం: కె. బాపయ్య శ్రీధరింపజేయు

పోస్టుద్వారా హిందీ నేర్చుకోండి

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయులకు మరియు స్టాచ్యుటరీ బాడీస్/ అండర్ టేకింగ్సు యందలి ఉద్యోగులకు

ప్రత్యేక కోర్సులు

ఈ క్రింద వివరించిన హిందీ కరెస్పాండెన్స్ కోర్సులకు, హిందీ తను మాతృ భాషగా చేసట్టియు, అర్హులయినట్టి డిపార్ట్‌మెంటల్ ఉద్యోగులకు, సెంట్రల్ హిందీ డైరెక్టరేట్ వారు నడుపుచున్నారు.

1. ప్రవేశ్ (ప్రారంభకులకు ఒక ఏడాది ప్రాథమిక కోర్సు)
2. ప్రవీణ్ (హిందీలో మిడిల్ స్కూల్ స్థాయిలో దాదాపు ఒక ఏడాది కోర్సు)
3. ప్రాగ్య (హిందీలో మెట్రిక్యులేషన్ స్థాయికి సమానమైన ఒక ఏడాది కోర్సు)

మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫేర్స్ వారిచే నడుపబడు కోర్సులకు సమానముగా ఈ కోర్సులు నడుపబడుచున్నవి. నడరు మినిస్ట్రీయొక్క సిలబస్ మరియు పాఠ్య పుస్తకములే ధారంగా అఫిషియల్ హిందీ భాషకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ హిందీ మాతృ భాషగా గల ఉద్యోగుల అవసరాలను తీర్చుటకై. ఈ కోర్సులు ప్రత్యేకంగా రూపొందింపబడినవి.

ఈ కోర్సుల కొత్త తరగతులు తేది 1—1—1974 నుండి ప్రారంభింపబడుచున్నవి యిందుకై దరఖాస్తులు మరియు ఫీజులు అందుకొనుటకు కడవటి తేది 31—12—73

అర్హతలు ఈ కోర్సులందు ప్రవేశములు ఈ క్రింద వివరించిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ వర్గములకు మాత్రము యివ్వబడుచున్నవి. (i) హిందీ బోధన నిమిత్తం క్రింద మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫేర్స్ వారిచే నెలకొల్పబడిన హిందీ బోధిని కేంద్రములలోని ప్రదేశములో ఉద్యోగమునందున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు. (ii) ఆడమినిస్ట్రేటివ్ స్టాఫ్ (iii) క్లాస్ I ఆఫీసర్లు (iv) సెంట్రల్ స్కూల్స్ ఆర్గనైజేషన్ నందలి స్కూల్ ఉపాధ్యాయులు మరియు (v) స్టాటుటరీ బాడీలు మరియు పబ్లిక్ అండర్ టేకింగ్ నందలి ఉద్యోగులు. దరఖాస్తులు ఆ యా డిపార్ట్‌మెంటుల వారి ద్వారా పంపుకొనవలెను

ఫీజు సాధారణమయిన ఫీజు క్రింద రు. 20/— (సంవత్సరమునకు చార్జీ చేయబడును ఈ సొమ్మును దరఖాస్తు ఫారముతో కూడా న్యూఢిల్లీ, రామకృష్ణపురం నందలి పోస్ట్ ఆఫీసునందు సెంట్రల్ హిందీ డైరెక్టరేట్ వారికి చెల్లించబడునట్లుగా క్రాస్డ్ ఇండియన్ పోస్టల్ ఆర్డర్ల ద్వారా చెల్లించవలెను.

ప్రవేశ ఫారములకు జతయు ప్రాస్పెక్టస్ ఈ క్రింది అడ్రసు నుండి పొందగలరు. ప్రవేశము ఫారము మరియు ప్రాస్పెక్టస్ కొరకు పంపు ప్రతి అభ్యర్థనతో కూడా స్వంత అడ్రసు మరియు 20 పైసల పోస్టేజి స్టాంపులు గల (24 సెం.మీ. × 11 సెం.మీ) కవరు జతపరచి పంపవలెను.

కరెస్పాండెన్స్ కోర్సెస్ డిపార్టుమెంట్
సెంట్రల్ హిందీ డైరెక్టరేట్
(మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ సోషియల్ వెల్ ఫేర్)
వెస్ట్ బ్లాక్ VII, రామకృష్ణపురం, న్యూఢిల్లీ—110022.

davp 511 (83) 73

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

1973—74 సంవత్సరమునందు ఆంధ్రప్రాంతములో గల ప్రభుత్వ మెడికల్ కాలేజీలలోని ఇంటిగ్రేటెడ్ ఎం.బి.బి.ఎస్. కోర్సులయొక్క I యేడాది తరగతియందు ప్రవేశము పొందుటకై ప్రాథమిక నోటిఫికేషన్.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ప్రాంతములోగల ఎం. బి. బి. ఎస్. కోర్సుయొక్క I వ యేడాది తరగతియందున్ను ఆంధ్రా యూనివర్శిటీ ప్రాంతములోగల ఇంటిగ్రేటెడ్ ఎం. బి. బి ఎస్ కోర్సుయొక్క 1 వ యేడాది తరగతియందున్ను ప్రవేశము పొందుటకు సంబంధించిన ప్రవేశ పరీక్ష 1973 డిసెంబరు రెండవ లేక మూడవ వారమునందు యే ఆదివారమువాడైనను జరుపబడవచ్చును. నిర్దిష్టమైన తేదీ తరువాత ప్రకటింపబడును

ఈ పరీక్షకు హాజరు కాదలచిన అభ్యర్థులు, వారికి జరుపబోవు పరీక్ష ఆంధ్ర ప్రదేశ్ ఇంటర్మీడియెట్ స్టడీస్ బోర్డువారి ఇంటర్మీడియెట్ సైన్సుకోర్సు తాలూకు సిలబస్ ప్రకారము జరుపబడగలదని తెలిసికోగోరడమైనది. కాబట్టి యిట్టి అభ్యర్థులు ఆకస్మాత్ ప్రకటింపబడు తేదీలోగా దాఖలు చేయవలసిన తమ దరఖాస్తు ఫారములో కూడా దాఖలు చేయుటకు ఈ క్రింది డాకుమెంట్లన్నింటిని సంసిద్ధముగా వుంచుకొన వలసినదని తెలియజేయడమైనది.

1 స్టేటు బ్యాంకులోగాని లేక ప్రభుత్వ ఖజానాలోగాని, "XXIII Medical A Miscellaneous Medical Colleges" అను శీర్షికింద మార్కుల మెమోరాండము కొరకై చెల్లించవలసిన రు. 5/—తో చేరి రు. 25/— చెల్లించి పొందిన చలాన

2 ఆంధ్రప్రదేశ్‌నందలి ఆంధ్ర ప్రాంతమునందు నివసించుచున్నట్లు వేటివిటి సర్టిఫికేటు

3 పుట్టిన తేదీయొక్క సర్టిఫైడ్ కాపీ

4 మార్కుల మెమోరాండంయొక్క సర్టిఫైడ్ కాపీ.

5 ప్రవర్తన సర్టిఫికేటు.

6. పాంథిక స్థాయి సర్టిఫికేటు — స్కాలర్‌షిప్పులు పొందిన విషయము లేక పొందని విషయము తెలుపు సర్టిఫికేటు.

7. గజిటెడ్ ఆఫీసరు వారిచే వారి సంతకము మరియు స్టాంపుగల పాస్‌పోర్టు సైజు ఫోటోలు మూడు (ప్రొఫైల్సు అంగీకరింపబడవు.)

8. ఆర్మీడ్ పర్సనల్ (కాంబటెంటు) మాజీ సర్వీస్‌మెన్ (మాజీ కాంబటెంటు) సెంట్రల్ గవర్నమెంటు, సెంట్రల్ గవర్నమెంటు అండర్ టేకింగు, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్. ఐ. సి. ఆఫ్ ఇండియా వగైరా సర్వీసులక్రింద దరఖాస్తు చేయు దరఖాస్తుదారులు నిబంధనలందు తెలుపబడిన మేరకు అవసరమైన సర్టిఫికేట్లు దాఖలు చేయవలెను.

9. తండ్రి లేక సంరక్షకుని వృత్తిని తెలుపు సర్టిఫికేటు.

10. తండ్రి లేక సంరక్షకుని ఆదాయం తెలుపు సర్టిఫికెట్టు.

11. పాఠశాలలందు గడిపిన వివరములు తెలుపు సర్టిఫికెట్టు.

వయస్సు :— అభ్యర్థులు తేది 31 డిసెంబరు 1973 నాటికి 17 యేండ్లు నిండినవారై యుండవలెను. మరియు అదే తేదీనాటికి 22 యేండ్లు నిండినవారై యుండరాదు. అయినాకూడా షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు వయోపరిమితి సడలింపు (3) యేండ్ల వరకు యివ్వబడును.

పైన తెలియజేయబడిన ప్రవేశ పరీక్షకు హాజరుగాదలచిన అభ్యర్థులు తమకు ప్రవేశ అర్హతనిచ్చు పరీక్షలయందు అనగా ఇంటర్మీడియెట్, ఎ. యు. సి, హెచ్.ఎస్.సి., హెచ్.పి, బి.ఎస్.సి. మరియు ఎం.ఎస్.సి. పరీక్షలందు సైన్సు సబ్జక్టులలో మొత్తము 50% కు తక్కువ గాకుండా మార్కులు పొందియుండవలెను. షెడ్యూల్డు కులములు, మరియు షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులు, సైన్సు సబ్జక్టులందు మొత్తము మీద 45%నకు తక్కువగాకుండా పొందియుండవలెను. సైన్సు సబ్జక్టులంటే ఫిజిక్సు, కెమిస్ట్రీ, బాటనీ మరియు జూఆలజీ.

(సం) కే. రమేష్‌పాయ్,
డైరెక్టర్ ఆఫ్ మెడికల్ & హెల్త్ సర్వీసెస్.

"పగటికలల"లో శ్రీలిత...

పదహారూడు రోజుల పగటి కలలు

మహాగణపతి మూవీస్ "పగటి కలలు" చిత్రాన్ని రెండు భాషలలో పదమూడురోజులలో పూర్తి చెయ్యడం జరిగింది. కళాంటి సంఘటన చిత్రజగతిలో యిదే ప్రథమం అని తెలిసింది. చిత్రంలో అవుట్‌డోర్ తప్ప మరొకటి కనిపించదు. పాటలు లేవు. పైటం

సినిమా

గులు కానరావు. ముఖ్యపాత్రలను పోషించిన శ్రీలలిత, అరున్ వెండి తెరకు కొత్తవారు. నాయిక వేషధారిణి మాతృభాష తెలుగు. ఈ చిత్రాన్ని కె. నాగరాజన్ నిర్మించారు. దర్శకత్వాన్ని తెక్కెట్టి నాగరాజ, సంగీతాన్ని ఆర్. రత్నం, చాయను టి. ఎల్. ఎన్నప్ప నిర్వహించారు. తల్లిదండ్రుల ఆసక్తిని మీరి ప్రేమించిన వ్యక్తిని పెళ్ళాడి చివరికి ఆశాభంగం చెందిన ఒక అభాగ్యురాలి కథ యీ పగటికలల చిత్రం.

రాజబాబుకు మనోరమ జోడీ

శ్రీ వాసిరాజు ప్రకాశం నిర్మిస్తున్న "పల్లె పడుచు" చిత్రంలో తమిళచిత్రనటి మనోరమ రాజబాబుకి జోడీగా నటిస్తోంది. ఈ జంటకు తొలిచిత్రం ఇదే. పూర్వపు ప్రసిద్ధ ఒక కొత్తతరహా పాత్రను పోషిస్తున్నది. మంచి, మమత నిండిన అమాయకురాలి పాత్రను ఆమె ధరిస్తున్నది. విలాస జీవితానికి అలవాటుపడ్డ జల్సాపురుషుడుగా కృష్ణంరాజు నటిస్తున్నారు. ఆడదానిని అలుసుగా ఎంచే కృష్ణంరాజుకు తారదను చూడగానే జ్ఞానోదయం కలుగుతుంది. ఈ పువ్వు ఆరాధించ దానికే వచ్చి నిన్నుంది. అని ఆమెను మన్నించంగా యుండదే దిగివస్తాడు. ఈ సన్నివేశం ఉదాత్తం గనుకనూ, అద్భుతంగా కొత్త టూనం సంతరించుటలచే. మాటలను బొల్లిముంత, సంగీతాన్ని రాజేశ్వరరావు సమకూరుస్తున్నారు. ఈ చిత్రాలకు ఎడిటర్ నిర్వహించారు. ముఖ్య పాత్రలను అంజలిదేవి, రాజబాబు, రాజశ్రీ పోషిస్తున్నారు.

— శ్రీనివాస్

శిల్పులు. చిత్రకారులకు బహుమతి ప్రదానం

మదరాసు, నవంబరు 11. నేషనల్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ సంఘంవారు గురువారంనాడు సమావేశమై ఈ క్రింది నాలుగు ఈ యేడు వేలమందిలో ప్రావీణ్యం ప్రదర్శించినందుకు బహుమతులు ప్రకటించారు:

శ్రీ వి. కాశాస్త్రికి గంధపు చెక్కతో 'మహారథం' తయారు చేసినందుకుగాను మహాత్మాగాంధి శతజయంతి మెమోరియల్ బహుమతి క్రింద రు. 1000. శ్రీ ఆజీజుకు 'ఉదయిస్తూంతోఅశ్వాలు' అనే తైలవర్ణచిత్రం తయారుచేసినందుకు రెండవబహుమతి క్రింద రు. 500. శ్రీ ఎ. జె. టి. జేమ్సుకు 'ఉద ఉన్నన్ని సల్లపరిత్ భానుడు' అనే పేరుతో మహాబలిపురం తీరమందలి దేవాలయ తైలవర్ణ చిత్రం తయారుచేసినందుకు రు. 250.

మొదటి బహుమతి పొందిన శ్రీ కాశాస్త్రి వయసు 43 సంవత్సరాలు. తిరుమళిశై, మదరాసు—56 నివాసి, కొయ్యపై వివిధ చిత్రాలు చెక్కడంలో 15 ఏళ్ళ అనుభవం ఉంది. 1970 లో బియ్యపు గింజలు కొయ్యలో చెక్కినందుకు ఈయనకు జాతీయ బహుమతి లభించింది. 27 ఏళ్ల శ్రీ ఆజీజు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని లలిత కళల కళాశాలలో తైల వర్ణ చిత్రణలో డిప్లమా పొందారు. బహుమతి పొందిన శ్రీ జేమ్స్ ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చి మదరాసులో స్థిరపడ్డారు. తైల వర్ణ చిత్రణలో ఆయనకు 20 ఏళ్లపైగా అనుభవం ఉంది.

మార్కెట్ ధరలు

మద్రాసు మార్కెట్

మద్రాసు, నవంబరు 13:

వెండి ధరలు

వెండి కిలో గ్రాం 815—00. వెండి చిల్లర ధర 10 గ్రాం 8—25. కిలోలో సిల్వర్ కిలో గ్రాం 802—00.

బంగారం ధరలు

14 క్యారట బంగారము 1 గ్రాం చిల్లరగా 22—25. నగల బంగారము 22 క్యారటు 1 గ్రాం చిల్లరగా 35 00. 24 క్యారట శుద్ధ బంగారము 10 గ్రాములు 365—00

వేరుశనగ నూనె

100 కిలో గ్రాములకు టోకు ధర నూనెలో 680—00. అమ్మకంచేస్తే అదనం. చిల్లర ధర కిలో 1 కి 7—10.

వేరుశనగ కాయలు

80 కిలోగ్రాంలు సీతాకాలపు సీజన్ కొత్తవి 270—00.

ఆముదం

100 కిలోగ్రాంలు తిరువత్తూరు నాటినల్ టోకుధర తెలుపలేదు. చిల్లర ధర 640.00. సేలం లోటన్ శ్యాన్‌బ్రాండ్ 16.05 కిలో గ్రాంటన్ను 1 కి 99—00.

కొబ్బరి నూనె

కిలోన్ ఎం.ఎస్. మాల్ టన్ను 1 కి 16—06 కిలో గ్రాం ఎం. 220 టు 222—00.

వేరుశనగ పిండి

69 కిలోగ్రాంలు బస్తా డి.ఎస్. ఆయిల్ కేక్ క్వాలిటీ 75—00.

మిర్యాల నూనె

ఆగ్రోమార్క్ 17 కిలోగ్రాం 127—50 చిల్లర ధర కిలో 1 కి. 8—25

చక్కెర

కోటన్ మార్కెట్ ధర 344 టు 346—00.

ఆదోని వేరుశనగ, పత్తి మార్కెట్

ఆదోని, నవంబరు 12:

ఈ రోజు ఇక్కడి వేరుశనగ, పత్తి మార్కెట్‌లో ధరలు ఈ విధంగా వున్నాయి

వేరుశనగ నూనె	రు.	69—00
నూనె పిండి	రు.	10—00

యూనిట్ ట్రస్టు

బొంబాయి, నవంబరు 12

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యూనిట్ ఒకటి అమ్మకం, కొనుగోలు ధరలు ఈలా ఉండగలవు:

రు. 10—70, రు. 10—40.

రాజకుమారి థియేటర్ (టి.నగర్)
ఏర్‌కండిషన్డ్ (ఫోన్: 442770)
ప్రతి రోజు సా. 12.15 గంటలకు
ప్రేమనగర్ (తెలుగు)
గెస్ట్‌మన్‌కలర్
పద్మశ్రీ నాగేశ్వరరావు, వాణిశ్రీ, గుమ్మడి.

ఏజెంట్లు కావలెను

ఇన్‌స్ట్రీమ్ తెలుగు పిల్లల వారపత్రికకు ఏజంట్లు కావాలి. నియమములకు మేనేజర్ ఐ స్ట్రీమ్ వీక్లీ, కోడంబాకం, మద్రాస్—24.

క్రీడారంగం

హైదరాబాద్ స్కూల్స్ క్రికెట్ జట్టు ఎన్నిక

హైదరాబాద్, నవంబర్ 12: ఘులాం అహమ్మద్ ట్రాఫీకై నవంబర్ 23 వ తేది నుంచి గుంటూరులో ఆంధ్రతో పోటీ చెయ్యనున్న హైదరాబాద్ స్కూల్స్ క్రికెట్ జట్టుకు క్రింది అబ్బాయిలు ఎన్నికయ్యారు:

ఖలీద్ అబ్దుల్ క్వయూమ్ (కెప్టెన్), అర్షద్ అయూబ్ (వైస్‌కెప్టెన్), ఏయాజ్ బేగ్, ఖాజాఫతియుల్లా, మోహసిన్ అలీ, సాయినాథ్, వాహబ్, జలాల్, శివకుమార్, విశ్వనాథ్, అమీర్‌బేగ్ జంగ్, షహీద్, నవాజ్, ముస్తఫా.

ఈ దక్షిణమండల అంతరరాష్ట్ర స్కూల్స్ క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీలకు హైదరాబాద్ జట్టుకు శ్రీ దుర్గాప్రసాద్ మేనేజర్‌గా వ్యవహరిస్తారు.

బొంబాయిపై మిగిలిన భారత క్రికెట్ జట్టు విజయం

బెంగుళూరు, నవంబర్ 12: నాలుగు రోజులపాటు ఇక్కడ జరిగి, చివ్వటితో సమాప్తమైన క్రికెట్ మ్యాచీలో రంజీ ట్రాఫీ చాంపియన్లయిన బొంబాయిని మిగిలిన భారతజట్టు మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యతబట్టి వోడించి ఇరానీ కప్‌ను సాధించింది.

స్కోరు: మిగిలిన భారత జట్టు—444, రెండు వికెట్లకు 77.

బొంబాయి: 233, ఎనిమిది వికెట్లకు 'డిక్లేర్' చెయ్యగా 372.

న్యూయార్క్ మార్కెట్

న్యూయార్క్, నవంబరు 12:

ప్రతి అక్టోబరు నాయిదా	ధరలు
ప్రారంభ ధర	76.50
ముగింపు ధర	76.00

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
సేలం నోటీసు నెం. 1/73—74

సీయోవలం సెంట్రల్ స్టోర్సువద్ద ఉన్నటు వంటి ఈ బోర్డుకు చెందినటువంటి A. P. V. 1087 ఉపాటో వాన్‌ను తేది 30—11—73 న సా. 3 గంటలకు యథాతథ స్థితిలో సేలము వేయబడును.

రు. 500 లు (ఐదు వందల రూపాయలు మాత్రం) ధరావతుగా సేలమునకు ముందుగా చెల్లించవలెను. ఆసక్తిగల పాటదారులు ఇతర వివరముల కొరకు ఆఫీసు పని సమయములలో ఈ క్రింది సంతకపుదారుని సంప్రదించవచ్చును.

డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్,
ఆపరేషన్, గాజువాక



మీ తలనొప్పులు అన్నీ మటుమాయమవుతాయి ఒకే ఒక సారిడన్‌తో
(పేద మాదుల 'బోష్')



ఒక్కే ఒక్క సారిడన్ నొప్పిని పోగొట్టును, నీదదేర్చును, నవోత్సాహమును కలిగించును.

బోష్ వారి ఒక నాణ్యమైన తయారు

భావి నిర్మాతలు

నేటి బాలలే రేపటి వారక రేగ పోదురు. మనం వారిని పెంచే తీరులోనే దేశ భవిష్యత్తు ఆధారపడి వుంది.

—జవహర్లాల్ నెహ్రూ

మన పిల్లల పట్ల మన కర్తవ్యం నిర్వహిద్దాం.

davp 73/422

కావేరీ బ్రాండ్

స్టేబుల్ బ్లీచింగ్ పౌడర్

నీటిలో కాలుష్య నిర్మూలనకూ, బట్టలు చలువచేయటానికీ పరిసరాల పారిశుద్ధ్యానికీ

ది మెట్టూర్ కెమికల్ & ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మెట్టూర్ డామ్-636402, సేలం జిల్లా.



ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్ వారి ఉత్పత్తి

అత్యధిక వెల: 50 పైసలకు 10
(స్థానిక పన్ను అదనపరం)

కడుపులో పేగులు పేగులు పుంది చేతిలో కమ్ముంది
దాలికి అమ్మోరు బొట్టుంది పంపడాలికాకపోతే
పరాలికాలాడ్డాలికొచ్చానమనుకున్నారా?

సమత బిత్రం వారి

ఇదీ లోకం

కథ, మాటలు: కె. యస్. ప్రకాశరావు పాటలు: కె. చక్రవర్తి
సంగీతం: టి. ఆర్. యాలేంద్ర కెమెరా: వి. యస్. ఆర్. భాస్కర్
నిర్మాత: శ్రీ లక్ష్మి

లక్ష్మి పిక్చర్స్ నిర్మిత

LAKSHMI PICS

తప్పక చూడండి!

కలలు కన్నరాధ! ఈ రాధ కలలు వింతవరకు ఫలించాయి?

పక్కి హృదయాలు

నిర్మాత: యమ్. ముత్తుకారుణరావు

పేరు మార్పు

మూర్కాపురం తాలూకా గంగరం గ్రామ వ్యవసాయ గ్రంథిలి పెద్ద బాలోలయ్య మనవరుడైన వెంకయ్య అను పేరు గల 13 సం॥ల్ప వయస్కులుగా నుండు నేను, అను పేరులో వ్యవహరింపబడుచున్నాను. ప్రస్తుతం శ్రీశైలంలో ఉండుచున్నాను. కాబట్టి నా పేరు గ్రంథిలి వెంకటేశ్వర్లు అని మారుచున్నది కోరుచున్నాను. గ్రంథిలి వెంకటేశ్వర్లు,

శ్రీశైలం, తేది 9—11—73

లిబర్టీలో (ఫోన్: 422926)

రోజు 3 ఆటలు

పట్టినిల్లు మెట్టినిల్లు

నేటి రాత్రి 9-30 గంటలకు

ఇనుప భారతిలో

హరికథా కృష్ణగారి వ్యాఖ్యానంతో

"వింత కథ"

ప్రత్యేక రేడియో కార్యక్రమం

వినండి.

విచ్చుకున్నది
కన్నె విరజాజి
వెచ్చదనానికై
వేచివున్నది!



రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్

డాక్టరుబాబు

నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి దర్శకుడు టి. ప్రభాకర్ బాబు

లక్ష్మి పిక్చర్స్ వారి

బురబుర పొంగే నురుగు
తళతళ మెరిసే తెలుపు

బోనస్ మీకు రెట్టింపు గ్యారంటీకూడా ఇస్తుంది!

1. బట్టలను అతి తెల్లగా ఉతుకుతుంది.
2. సబ్బు కంటే అతి తక్కువ ఖర్చుతో.

ఇదిగో మీ బోనస్: ఉత్తమ సబ్బుకంటే 60% ఎక్కువ బట్టలను ఉతుకుతుంది. అతి తెల్లగా కూడా ఉతుకుతుంది. దీనిలో తెలుపుచేసే ప్రత్యేక పదార్థం ఉన్నది.

బోనస్‌లో ఉతికిన బట్టలను నీలిమందు అవసరంలేదు.

రెట్టింపు గ్యారంటీతో గూడిన తెలుపు- బోనస్

టాటావారి తయారి

CMTB-15-203 TD

దోమలు జీవితాన్ని దుర్భరం చేస్తాయి

మీకు కావాలి ఓడోమాస్

అత్యధికంగా అమ్ముడవుతున్న దోమల నివారిణి

పగటి ● పసిపాపలకు కూడా-నిరపాయకరమైనది

3 బలాసిరా

CHAITRA-BES-1 Tel

కావలెను

పార్టు టైమ్ తెలుగు ట్రాన్సులేటర్లు, క్లర్కులు, కంపోజిటర్లు కావాలి. అప్లికేషన్లు కవరుతోకూడా ఐస్ క్రీమ్ విక్లి, కోదండరాకం, మద్రాసు—24.

మిషనరీ

"మోడీ" వారి వద్దకు రండి: శ్రేష్ఠమైన, సరసమైన వర్క్ షాపు మిషనరీ లేతులు, డ్రిల్లింగులు, వెల్డింగ్ ట్రాన్సుఫార్మర్లు, గ్రైండర్లు, షేవర్లు, పైప్ (పైప్పులు), స్పేటింగ్ (సెస్, సామిల్సు మిషీన్లు పొందండి. దక్షిణ ఇండియా యందంతటా వేలాది సంఖ్యలో యీ యంత్రములు పనిచేయుచున్నవి. ఐదు యేండ్లు పూచీ. వందలాది మిషీనులు సంసిద్ధముగానున్నవి. మా షో రూమునకు విచ్చేయండి. స్వయంగా సంతృప్తిపొందండి. హైర్ పర్చేస్ విధానము కూడా నెంటనే లభించును. 28/ఇ, పోస్టు ఆఫీసు వీధి, మద్రాసు—1.

మూలశంకకు
త్వరగా
సమ్మకమైన
హెడన్‌సా
పరీక్షమంతో
చికిత్సను పొందండి
శస్త్రచికిత్స
అవసరములేదు!

Bensons-21-01-TEL

CTC

garuda

గరుడ

చిట్ & ట్రేడింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

115-డి, మౌంట్ రోడ్, మద్రాసు—600 018

తమ

ప్రొద్దుటూరు బ్రాంచిని

లక్ష్మి జ్యుయలర్సు బిల్డింగ్సు,
మెయిన్ బజారు, ప్రొద్దుటూరు నందు

తేది 15 నవంబరు 1973 గురువారం ఉ॥ 9 గం॥లకు

ప్రారంభిస్తూ జరుపబడు పూజ మరియు ప్రారంభోత్సవమునకు మీరు హాజరు కావలసినదిగా హృదయపూర్వకముగా ఆహ్వానించుచున్నారు.

శ్రీ చంద్ర టబుల్ రెడ్డి,
ప్రొద్దుటూరు పంచాయతీ సమితి ప్రెసిడెంటు గారు
అధ్యక్షత వహించుటకు అంగీకరించియున్నారు.

శ్రీ కె. రంగా రెడ్డి, ఎం.ఎల్.ఏ., (కడప) మరియు
శ్రీ కె. సుబ్బారావు, ఎం.ఎల్.ఏ. (ప్రొద్దుటూరు) పాల్గొనుచున్నారు.

మేనేజింగ్ డైరెక్టర్
(టి. కె. గోపీనాథ్)

SISTA'S-MICO-3055 RI-TEL



నకిలీ ఫిల్టరు
నిజ స్వరూపం

పేరు పొందిన వస్తువులకు నకిలీ తయారీ వస్తువులు ఎప్పుడూ ఉంటాయి.

ఈ నకిలీ ఫిల్టర్ల నిజస్వరూపం ఆశ్చర్యం కలిగిస్తుంది. గుడ్డ తుంపులు, కాగితపు రద్దీ, ఇంకా చెత్త పదార్థాలు ఇవన్నీ ప్రమాదకరమైన తయారీ పదార్థాలు. ఈ పదార్థాలు కావు. అసలైన మైకో ఫిల్టరులోని-వినాశకర మైన దుమ్ము వగైరా వాస్తవంగా దాని నుంచి బహిష్కృతమౌతాయి.

మీ ఫ్యూయల్ ఇంజక్షన్ పంపు మరియు డీజిల్ ఇంజనుల అత్యుత్తమ రక్షణకోసం మీరు అసలైన మైకో ఫిల్టర్ల ఇన్సర్టులు తప్పక కొనండి. ఫిల్టరేషన్‌లో ఎట్టి దళ కైనా మా స్టార్-లేక-కాయిల్ పైపును అమర్చండి (ముందా-లేక చక్కని ఫిల్టర్ల). మైకోపైన ఆధారపడండి. లాభదాయకం.

మైకో కాయిల్-పైపు



మైకో స్టార్-పైపు



మోటరు ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్

MICO

LICENCE BOSCH

అందమైన అతివకు
అపూర్వమైన క్రొత్త రకపు సబ్బు



లక్స్ సుప్రీమ్ బ్యూటీ క్రీమ్ కూడ కలిగినది

లక్స్ సుప్రీమ్ మీ ముఖ చర్మము వట్టువలె మృదువుగా, అందముగా ఉండుటకు అపూర్వమైన క్రొత్త సబ్బు దానిలో మాత్రమే బ్యూటీ క్రీమ్ కూడ ఉంది.

పుష్కలంముగా వచ్చే దాని నురుగులో బ్యూటీ క్రీమ్ ఉన్న అనుభవము మీకు నిజంగా కలుగుతుంది.

లక్స్ సుప్రీమ్‌యొక్క నురుగు మీ ముఖమునకు మెరుగులు పెడుతూంటే, దాని క్రొత్త సువాసనలో మీరు మైమరచుతారు.

లక్స్ సుప్రీమ్‌తో మీ అందమునకు రాణింపు చేకూర్చుకోండి.
బ్యూటీ క్రీమ్‌గల ఏకైక సబ్బు యిదే.

మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మరియు శ్రీలంక స్టేట్లలో లభిస్తోంది.

హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి ఒక నాణ్యమైన తయారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras—1. Editor: S. Radhakrishna.